# ప్రజాశక్తి

ఆదివారం 15 డిసెంబర్ 2024 8 పేజీలు




ప్రకాశం బాపట్ల


## సాగునీటి సంఘాల
# ఎన్నికలు ఏకగ్రీవం

- తెలుగుదేశం పార్టీ మద్దతుదారుల హవా
- డెల్టా పరిధిలో 1104 సంఘాలకు గానూ 1081 ఏకగ్రీవం



సాగునీటి సంఘాల ఎన్నికలను పర్యవేక్షిస్తున్న బాపట్ల ఆర్‌డిఓ గ్లోరియా

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

జిల్లాలో కృష్ణా, పశ్చిమ డెల్టా పరిధిలోని సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ఏకపక్షంగా సాగాయి. అన్నింటినీ తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు కైవశం చేసుకున్నారు. సాధారణ ఎన్నికల అనంతరం జరుగుతున్న సాగునీటి సంఘాల ఎన్నికలను అధికార తెలుగుదేశం పార్టీ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చెయ్యకూడదని వైసిపి నేతలు నిర్ణయం తీసుకోవడంతో ఎన్నిక ఏకపక్షమైంది. డెల్టా పరిధిలో 1,104 నీటి సంఘాలకు గానూ 1,081 సంఘాలు ఏకగ్రీవమయ్యాయి. రెండు నీటి సంఘాలకు ఎన్నిక జరిగింది. 21 సంఘాల ఎన్నికలకు రైతులెవరూ ముందుకు రాకపోవడంతో ఎన్నిక నిలిచిపోయింది. సాగునీటి సంఘాల ఎన్నికల కోసం శనివారం ఉదయం 9.15 గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు. 12.30 గంటల వరకు ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల ఎన్నికలు నిర్వహించారు. ఒక్కొక్క నీటి సంఘానికి 12 మంది సభ్యులను ఓటర్లు ఎన్నుకున్నారు. సాయంత్రం మూడు గంటల నుంచి నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలను నిర్వహించారు. దాదాపు అన్ని ఏకగ్రీవంగా జరిగాయి. కృష్ణా, పశ్చిమ డెల్టా పరిధిలోని సాగునీటి సంఘాలకు, సాగర్ కాలువ పరిధిలో ఉన్న కాలువలు, చెరువుల సంఘాలకు శనివారం ఎన్నికలు జరిగాయి. ఈ నెల 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీల ఎన్నికలు ▶ 2లో

## జిల్లా అభివృద్ధికి
# రూ.10 వేల కోట్లు కేటాయించాలి

- సిపిఎం జిల్లా మహాసభ తీర్మానం
- చీమకుర్తిలో ప్రతినిధుల సభ ప్రారంభం
- గత విధానాలనే చంద్రబాబు అమలు చేస్తున్నారని రాష్ట్ర నేతల విమర్శ

కార్యదర్శి నివేదికను ప్రవేశపెడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

**ప్రజాశక్తి- చీమకుర్తి, ఒంగోలు బ్యూరో**

జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని సిపిఎం 14వ జిల్లా మహాసభలో తీర్మానం చేశారు. శనివారం నాడు చీమకుర్తిలోని బూచేపల్లి కళ్యాణమండపం (కామ్రేడ్ సీతారాం ఏచూరినగర్)లో సిపిఎం జిల్లా మహాసభల్లో భాగంగా ప్రతినిధుల సభ ప్రారంభమైంది. సభకు అధ్యక్ష వర్గంగా పూనాటి ఆంజనేయులు, సోమయ్య, కె.రమాదేవి వ్యవహరించారు. జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ సభకు స్వాగతం పలికారు. కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు హాజరై.. మహాసభలను పర్యవేక్షించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కారుసాల సుబ్బరావమ్మ ప్రారంభ ఉపన్యాసం చేశారు. సుబ్బరావమ్మ మాట్లాడుతూ మహిళలు వద్దన్నా పాలకులు మద్యాన్ని ఊరువాడా విచ్చలవిడిగా అమ్ముతున్నారని విమర్శించారు. ప్రజల హక్కులను కాలరాసేందుకే క్రిమినల్ చట్టాలలో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసిందని పేర్కొన్నారు. ధరలు, నిరుద్యోగం విపరీతంగా పెరిగాయన్నారు. రైతుల భూములను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. ప్రజల హక్కులను కాపాడేందుకు పోరాటాలతో, ఉద్యమాలతో ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు.

వెనుకబడిన ప్రకాశం జిల్లా అభివద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలనే తీర్మానాన్ని జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టారు. మహాసభ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. 1970లో జిల్లా అని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అభివద్ధి లేదని సభలో నేతలు విమర్శించారు. ఇటీవల 56 మండలాలు విడదీసి.. 38 మండలాలుగా జిల్లాను ఏర్పాటు చేశారన్నారు. పాలకుల స్వప్రయోజనాలు తప్ప జిల్లా అభివద్ధిని పట్టించుకున్న పాపానపోలేదని పేర్కొన్నారు. పారిశ్రామికంగా అభివద్ధి చేయాలని, విద్య, వైద్య సౌకర్యాలు, రోడ్లు అభివద్ధి చేయాలని, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి.. నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వాలన్నారు. ట్రిపుల్ ఐటీ నిర్మాణాన్ని చేపట్టాలని, పేర్నమిట్టలో యూనివర్శిటీ భవననిర్మాణ పనులను ప్రారంభించాలని పేర్కొన్నారు. రిమ్స్‌లో సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభించాలని, నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైను పూర్తి ▶ 2లో

# గంటల వ్యవధిలోనే..

- బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతం
- తల్లికి క్షేమంగా అప్పగించిన ఎస్పీ దామోదర్
- పోలీసులను అభినందించి.. ప్రశంసాపత్రాలు అందజేత

బాలుడిని తల్లికి అప్పగిస్తున్న ఎస్పీ దామోదర్

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

**పది నెలల బాలుడి కిడ్నాప్ కథ సుఖాంత మైంది. ఎస్‌పి ఆదేశాల మేరకు ఐదు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు ప్రారంభించి.. గంటల వ్యవధిలో బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎస్‌పి దామోదర్ వివరాలు వెల్లడించారు.**

ఒడిశా రాష్ట్రానికి చెందిన ఊర్వశి, ప్రదీప్ ఐదేళ్లుగా ఒంగోలులో నివాసముంటున్నారు. ప్రదీప్ స్థానిక కార్ కేర్ షాప్‌లో మెకానిక్‌గా పనిచేస్తున్నారు. శుక్రవారం నాడు ఊర్వశి తన పక్కింట్లో పనిచేసే దయామణికి తమ పిల్లవాడిని చూసుకోమని చెప్పి స్నానానికి వెళ్లింది. స్నానం చేసిన వచ్చిన తర్వాత బాబును ఇవ్వాలని ఊర్వశి అడిగింది. కొట్టు వరకు వెళ్లి వస్తానని చెప్పి బాలుడిని తీసుకుని దయామణి వెళ్లింది. ఆమె ఎంతకీ తిరిగి రాలేదు. దయామణి పనిచేసే ఇంట్లోకి వెళ్లి చూడగా ఆమె దుస్తులు కనిపించలేదు. అనుమానంతో బాలుడి తల్లిదండ్రులు శుక్రవారం సాయంత్రం 3 గంటల సమయంలో తాలూకా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తాలూకా పోలీసులు కేసు నమోదు చేశారు.

### 5 ప్రత్యేక బృందాల దర్యాప్తు

తాలూకా సిఐ అజయ్‌కుమార్ బాలుడి అపహరణ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఐదు బందాలు దర్యాప్తు చేపట్టాయి. వన్‌టౌన్ సిఐ ఆధ్వర్యంలో ఒక బందం, టూ టౌన్ సిఐ ఆధ్వర్యంలో రెండో బందం, తాలూకా సిఐ ఆధ్వర్యంలో మూడో బందం, రూరల్ సిఐ ఆధ్వర్యంలో నాలుగో బందం, సింగరాయకొండ సిఐ ఆధ్వర్యంలో ఐదో బందం కిడ్నాప్ అయిన బాలుడి ఆచూకీ కోసం ప్రయత్నించాయి. బాలుడి ఫొటోలను, కిడ్నాప్ చేసిన మహిళ ఫొటోలను అన్ని వాట్సాప్ గ్రూపుల్లో, మహిళా పోలీస్ గ్రూపుల్లో, విలేజ్ వాట్సప్ గ్రూపుల్లోనూ, రైల్వే పోలీస్ వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేశారు. తనకు వచ్చిన సమాచారంతో తాలూకా సిఐ అజయ్‌కుమార్, హెడ్ కానిస్టేబుళ్ళు సింగయ్య, రవి కలిసి గుడ్లూరు మండలంలో మామిడి తోటలో కిడ్నాపైన బాలుడిని ఉంచినట్లు గుర్తించారు. ఉలవపాడు ఎస్‌ఐ అంకమ్మ సహకారంతో మామిడి తోటలోకి వెళ్లగా పోలీసులు రాకను గమనించిన నిందితులు బాలుడు మణికంఠను అక్కడ వదిలేసి పరారయ్యారు. బాలుడిని ▶ 2లో

# కొడుకే కిరాతకుడు

- ఆస్తి కోసం తల్లిదండ్రులను దారుణంగా చంపిన కుమారుడు
- దంపతుల హత్యతో ఉలిక్కిపడ్డ అప్పికట్ల..

విజయభాస్కరరావు, సాయికుమారి (ఫైల్)

**ప్రజాశక్తి-బాపట్ల**

బాపట్ల మండలంలోని అప్పికట్ల గ్రామం శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా ఉలిక్కిపడింది. తన తల్లిదండ్రులకు దినం చేయాలని కుమారుడు గ్రామంలో పెద్దగా కేకలు వేయడంతో ఏమైందో తెలియని గ్రామస్తులు వృద్ధుల ఇంటి వద్దకు పరిగెత్తుకుంటూ వెళ్లారు. రక్తపు మడుగులో తలలు సైతం గుర్తించలేని స్థితిలో విగత జీవులుగా పడి ఉన్న వృద్ధ దంపతుల మృతదేహాలను చూసి భయాందోళనకు గురయ్యారు. కన్నకొడుకే తల్లిదండ్రులను కిరాతకంగా హతమార్చిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో బాపట్లలోని అప్పికట్లలో జరిగింది.

నిందితుడు కిరణ్‌చంద్ర (ఫైల్)

బాపట్ల మండలం అప్పికట్లకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పాగోలు విజయభాస్కరరావు(70), పాగోలు వెంకట సాయికుమారి(65) దంపతులకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుమార్తెకు, కుమారుడికి వివాహం చేసి.. అప్పికట్ల గ్రామంలోనే వృద్ధులు స్థిరపడ్డారు. కుమారుడు పాగోలు కిరణ్‌చంద్ర చీరాల బోసునగర్‌లో పోస్టల్ శాఖలో ఉద్యోగం చేస్తున్నారు. పాగోలు విజయభాస్కరరావు ప్రధానోపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ చేసిన అనంతరం వచ్చిన డబ్బులను, ఆయన దగ్గర ఉన్న ఆస్తిపాస్తులను కుమార్తెకు ఇస్తున్నాడనే అక్కసుతో కుమారుడు కిరణ్ చంద్ర గత కొన్ని రోజులుగా వద్ద తల్లిదండ్రులతో గొడవలు పడుతున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి కూడా తల్లిదండ్రులతో అరగంటసేపు గొడవ పడి.. పక్కనే ఉన్న మంచం కోడుతో వద్ధ తల్లిదండ్రుల తలలపై దాడి చేసి.. హతమార్చాడు. గ్రామస్తులు నిందితుడి కాళ్లు, చేతులు కట్టేసి పోలీసులుకు అప్పగించారు. సమాచారం అందుకున్న బాపట్ల డీఎస్పీ వెంకట రామాంజనేయులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహా లను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియావైద్యశాలకు తరలించారు. బాపట్ల రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

(మొదటిపేజీ తరువాయి)

జరగనున్నాయి. అనంతరం ప్రాజెక్టు కమిటీ ఎన్నిక జరగనుంది.

పర్చూరు నియోజకవర్గ పరిధిలో కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని 14 సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికల్లో అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా అన్నింటినీ కూటమి సభ్యులు కైవసం చేసుకున్నారు. ఒక్క స్వర్ణ గ్రామ నీటిసంఘం నుంచి జనసేన తరపున ఎన్నికయ్యారు. అలాగే సాగర్ కాలువ కింద 4 డిస్ట్రిబ్యూటరీ కమిటీల పరిధిలో ఉన్న 24 సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికల్లో అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా అన్నింటినీ కూటమి సభ్యులు గెలుపొందారు. కృష్ణా, పశ్చిమ డెల్టా పరిధిలోని చిన్నగంజాం పరిధిలోని పెద్దగంజాం డబ్ల్యూఏ-1 నుంచి అధ్యక్షుడిగా పోద వీరయ్య ఉపాధ్యక్షుడిగా భోగిరెడ్డి కోటిరెడ్డి ఎన్నికయ్యారు.

డిఎస్‌పికి ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎస్‌పి ఎఆర్. దామోదర్

## గంటల వ్యవధిలోనే..

(మొదటిపేజీ తరువాయి)

క్షేమంగా వారి తల్లిదండ్రులకు ఎస్‌పి దామోదర్ అప్పగించారు.

**పోలీసులకు అభినందనలు**

బాలుడి కిడ్నాప్ కేసును గంటల వ్యవధిలోనే ఛేదించిన పోలీసులను ఎస్‌పి అభినందించారు. ఒంగోలు డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ కె. అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, ఒంగోలు టూ టౌన్ సిఐ ఎం.శ్రీనివాసరావు ఒంగోలు రూరల్ సిఐ ఎన్. శ్రీకాంత్ బాబు, శింగరాయకొండ సిఐ హజరత్తయ్య, ఒంగోలు తాలూకా ఎస్ఐ కష్ణ పావని, ఉలవపాడు ఎస్ఐ అంకమ్మ, ఎస్‌బి ఎఎస్ఐ రవి, హెడ్ కానిస్టేబుల్ సింగయ్య, కానిస్టేబుల్ వెంకట్రావు, శ్రీనివాసరావును ఎస్‌పి దామోదర్ అభినందించి.. ప్రశంసాపత్రాలు అందజేశారు.

## నిత్యావసరాలు పంపిణీ

**ప్రజాశక్తి-కొమరోలు**

మండల పరిధిలోని కసినేపల్లెకు చెందిన ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఎస్‌విబిఎస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కెపి గురవయ్య ఆర్థిక సాయం కల్వకుంట్ల గ్రామంలోని 30 మంది వితంతువులు, వృద్ధులకు వారానికి సరిపడ రూ.30 వేల విలులైన నిత్యావసర వస్తువులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌విబిఎస్ కళాశాల కరస్పాండెంట్ కెపి.గురవయ్య మాట్లాడుతూ పేదరికంలో ఉన్న వారికి, దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్నవారికి, వృద్ధులకు తాము సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ అధ్యక్షుడు డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అనేక గ్రామాలలోని నిరుపేదలకు తమ సాయం అందిస్తున్నట్లు తెలిపారు. వృద్ధులకు భోజనాలు, విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు వ్యాధులపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పేదలకు, వితంతువులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన కరస్పాండెంట్ కేపీ.గురవయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త సోలోమాన్, సిహెచ్.గురవయ్య, పరమేష్, దీవెనమ్మ, ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలి

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని, మిగిలిన రైల్వే లైన్లను కూడా త్వరగా పూర్తి చేయాలని, ఫుడ్ ఆక్వా వెజిటబుల్ పొగాకు ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభించాలని, ఈఎస్ఐ హాస్పిటల్‌ను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని, ఎయిర్‌పోర్ట్ పనులు ప్రారంభించాలని, శిల్పారామం నిర్మించాలని, పోతురాజు కాలువ ఆధునీకరణ పనులను చేపట్టాలని, కనిగిరిలో నిమ్స్, దొనకొండలో పారిశ్రామిక కారిడార్, మార్కాపురంలో మెడికల్ కాలేజీని ప్రభుత్వమే పూర్తి చేసి.. నడపాలని, ఒంగోలు, బేస్తవారిపేట, సింగరాయకొండ, వేములపాడు రోడ్లను నాలుగు లైన్లుగా నిర్మించాలని, అటవీ ఉత్పత్తుల ఆధారిత పరిశ్రమలను ప్రారంభించాలని, కొత్తపట్నంలో షిప్పింగ్ హార్బర్ పనులను ప్రారంభించాలని, ఒంగోలును స్మార్ట్ సిటీగా అభివద్ధి చేయాలనే అంశాలతో జిల్లా అభివద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని తీర్మానించారు.



### CHANGE OF SURNAME

I, **RAVIPATI BHASKARA RAO**, (Old Name), **S/o. RAYAPATI ANANDA RAO**, residing at Kollurupadu village, Ulavapadu Mandal, Sri Potti Sriramulu Nellore District, Andhra Pradesh

I have changed my surname from **RAVIPATI BHASKARA RAO** (Old Name) **to RAYAPATI BHASKARA RAO** (New Name) **S/o. RAYAPATI ANANDA RAO** as per affidavit dated 12-12-2024 before public Notary, Ongole.

### లింకు డాక్యుమెంటు పోయినది

చిరితోటి వెంకట్రావు తండ్రి ప్రభాకరరావు, వయస్సు 35 సం.లు, చాగొల్లు గ్రామం, ఉలవపాడు మండలం, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా అను నేను తెలియజేయునది ఏమనగా!

నా తాలూకు ఒంగోలు స,రి. వారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంటు నెం. 2895/2013రు గల లింకు దస్తావేజును నేను తేది.18-11-2024న కొత్తపట్నం బస్టాండ్ సెంటర్లో జిరాక్స్ తీసుకునే వెళ్లే క్రమంలో నా లింకు డాక్యుమెంటు ఎక్కడో పడి పోయినది. సదరు డాక్యుమెంటు పోయిన విషయం గమనించి మేము అంతా వెతికి, అందరిని విచారించాను, కాని దొరకలేదు దొరికిన వారు ఈ క్రింది చిరునామా గాని లేదా ఫోన్ నెంబర్ గాని తెలియపరచ వలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు
**చిరితోటి వెంకటరావు**
తండ్రి ప్రభాకరరావు
చాగల్లు గ్రామం,
ఉలవపాడు మండలం నెల్లూరు జిల్లా,
సెల్ నెంబర్ **9908164396**

### ప్రకటన

**మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అద్దంకి.**

**O.S.No: 23/2023**

Between :
తాటి సుప్రజ ..... వాది
మరియు
తాటి పెద్దబ్బాయి & 9 ఇతరులు .... ప్రతివాదులు

***To***
1) దూళిపాళ్ల వెంకటరమణ **(9వ ప్రతివాది)**
W/o వెంకటేశ్వర్లు.
2) కోయి హరిబాబు (10వ ప్రతివాది)
S/o ఆదినారాయణ.
9 & 10 ప్రతివాదులు R/o తాటివారిపాలెం హమ్లెట్ ఆఫ్ బొల్లాపల్లి (గ్రామం), మార్టూరు (మండలం) బాపట్ల (జిల్లా) అద్దంకి( DMC)

పై నంబరు దావాలో పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు జారీ అగునట్లుగా పైకోర్టు వారు ఉత్తర్వులు దయచేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల31-12-2024 తేదిన మీరు గానీ, మీ తరఫు వకీలు గానీ పైకోర్టు ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుసుకునేది.

**వాయిదా తేది : 31-12-2024**

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //**

**అద్దంకి**
**తేది:14-12-2024** ఇట్లు
**అడుసుమల్లి నాగార్జునరావు**
**వాది తరుపు న్యాయవాది, అద్దంకి**

### NOTICE

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET DISPUTE NO.52/2024**

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MRS.CH.KUSUMA KUMARI AND OTHERS ... OPPONENTS

**TO**
**OPPONENT NO:3.** Mr.Lanke Gopi, S/o.L.Rama Rao, Occ:Prop.M/s.Gopi Sea Foods, Issukapalli Road, Repalle. R/o.D.No.8-31-1/4, Kommuvari Street, 17th Ward, Repalle.

Please take notice that the above dispute is filed against Opponent No.3 of you and 5 others for recovery of Rs.7,18,351/- (Rupees SEVEN LAKHS EIGHTEEN THOUSAND THREE HUNDRED AND FIFTY ONE ONLY) and the same is posted to 4-01-2025 for the appearance of you i.e., Opponent No.3 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o. District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
**G.V.SUBRAHMANYAM**
**ADVOCATE FOR DISPUTANT**

### In The Court of The Principal Junior Civil Judge: Bapatla.

**O.S. NO: 320/2021.**

Between:
Pedamallu Markandeyulu ...plaintiff
V/S
Padamallu Markande yulu,
S/o Durga Rao,R/o
Chintayapalem,Village, Karlapalem,
(Mandalam) ...Defendent

ఈ నెంబరు దావాలో ప్రతివాది అయిన పెదమల్లు మార్కండేయులుగారు, వాది అయిన పెదమల్లు మార్కండేయులు గారి వద్ద Rs/-70,000/- డెబ్బై వేల రూపాయలు అప్పుగా తీసుకొని 01-09-2018 తేదీన ప్రాంసరీ నోటు వ్రాసి ఇచ్చియున్నారు. బాకీ చెల్లించలేదని వాది అయిన పెదమల్లు మార్కండేయులు గారు బాపట్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఈ దావా దాఖలు చేసుకొని యున్నారు. దావాలో మీకు నోటీసు నిమిత్తం ది.27-12-2024 తేదీనకు వాయిదా అయిఉన్నది. మీరు ఆరోజు ఉదయం గం. 10.30లకు శ్రీ కోర్టు వారి యెదుట స్వయముగా కాని లేదా ప్లీడరు గారి ద్వారా కాని కోర్టుకు హాజరుఅయి మీ యొక్క అక్షేపణలు తెలుపు కొనవలయును. లేని యెడల మిమ్మల్ని Exparty చేసి పరోక్షముగా తీర్మానించబడును.

ఇట్లు.
**వాదితరుపు న్యాయ వాదులు**
**I. Balakrishna,**
**U. SrinivasaRao.**
**Advocats, Bapatla.**
**Cell No:8639081383.**

### ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

**O.S.No. 199/24**

ది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, రిమ్స్ బ్రాంచి, ఒంగోలు rep by its బ్రాంచి మేనేజర్ by Name డి. మహేందర్ ... వాది
Vs
సాంబశివ ఇంజనీరింగ్ వర్క్స్, rep by its ప్రొప్రయిటర్ by name మేడూరి కిషోర్ వగైరాలు ..ప్రతివాదులు

**To.**
D1)సాంబశివ ఇంజనీరింగ్ వర్క్స్, rep by its ప్రొప్రయిటరు, by name మేడూరి కిషోర్, D.No. 37-1-407-138-37, 2nd Lane, భాగ్యనగర్ Near R.T.O. ఆఫీస్ ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.
D2)మేడూరి కిషోర్, S/o. గోవర్ధన్ రావు, ప్రొప్రయిటర్ ఆఫ్ సాంబశివ ఇంజనీరింగ్ వర్క్స్, R/o. D.No. 26-42-390, 2nd Lane, భాగ్యనగర్ Near R.T.O. ఆఫీస్, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబరు O.S.No. 199/24 దావాలో ప్రతివాదులైన మీకు ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా పై నెంబరు దావా O.S.No. 199/24 మీ హాజరు నిమిత్తం తేది 20-12-24నకు వాయిదా కలదు. కనుక ఆ రోజు ఉదయం 10-30 గంటలకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ లాయరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు O.S.No.199/24 లో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై నెంబరు O.S.No.199/24 దావాను మీ పరోక్షమున తీర్మానించెదరు.

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**

**వాయిదా తేది: 20-12-2024**

ఇట్లు
**పెండ్యాల శివహరి** B.A., L.B.L
**అడ్వకేట్, ఒంగోలు, ప్రకాశం జిల్లా,**

### CHANGE OF NAME

**I, BOMMISETTY GIRISH VENKATA KUMAR S/o.BOMMISETTY MADHUSUDHANA RAO (Old Name)** Resident of D.No.30-1-5(A), Addepallivari Street, Gandhi Road,Ongole,Prakasam District,Andhra Pradesh.

I Have changed my name as
**BOMMISETTY GIRISH KUMAR**
**S/o.BOMMISETTY MADHUSUDHANA RAO (New Name)**
Hence after my name is know as
**BOMMISETTY GIRISH KUMAR**
**S/o.BOMMISETTY MADHUSUDHANA RAO (New Name)**

### NOTICE

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET DISPUTE NO.49/2024**

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.A.RAMA RAO AND OTHERS ... OPPONENTS

**TO**
**OPPONENT NO:6.** Mrs. Amarthaluri Pavani, W/o.A.Ramarao, Occ: Proprietor, Harsha Sri Students Books and Stationary, Main Road, Martur Post & Mandal, Prakasam Dist.

Please take notice that the above dispute is filed against Opponent No.6 of you and 5 others for recovery of Rs.2,74,679/- (Rupees TWO LAKHS SEVENTY FOUR THOUSAND SIX HUNDRED AND SEVENTY NINE ONLY) and the same is posted to 4-01-2025 for the appearance of you i.e., Opponent No.6 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
**G.V.SUBRAHMANYAM**
**ADVOCATE FOR DISPUTANT**

### BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET DISPUTE NO.58/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/ BR.MANAGER. ... DISPUTANT
AND
MR.K.NAGA RAJU AND OTHERS ....... OPPONENTS

**TO,**
**OPPONENT NO:6.** Mr.Kokkiligadda Nageswara Rao, S/o.K.Anjaiah, R/o.D.No.10-19, Kothapalem post, Nizampatnam mandal, Bapatla Dist.

Please take notice that the above dispute is filed against Opponent No.6 of you and 7 others for recovery of Rs.10,23,041/- (Rupees TEN LAKHS TWENTY THREE THOUSAND AND FORTY ONE ONLY) and the same is posted to 4-01-2025 for the appearance of you i.e., Opponent No.6 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
**G.V.SUBRAHMANYAM**
**ADVOCATE FOR DISPUTANT**

### ANDHRA KESARI COLLEGE OF EDUCATION

**RECOGNIZED BY THE GOVT OF A.P.&N.C.T.E AFFILITED TO ANDRAKESARI (UNIVERSITY)CHERUVU KOMMUPALEM ROAD,PELLURU (POST) ONGOLE -523272PRAKASAM DIST.A.P,CELL:9848879655,8919145066.**

**B.Ed. ADMISSIONS NOTIFICATION -2024**
**CATEGORY-B(25%)-UNDER MANAGEMENT QUOTA &**
**SPOT ADMISSIONS(CATEGORY-A)**

Applications are invited from Edcet-2024 qualified or Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2024-2026 . Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B seats. CAT-B, spot admissions will be conducted at college from 07-12-2024 to 13-12-2024 Interested candidates may come with all original certificates and Tution fee.

**Vacancy position:** Category-B (Management quota) - 37 SEATS
Category-A (spot admissions). - 104 SEATS
EWS Quota - 15 seats

**Principal**

# కనీస వేతనం ఏదీ..?

## ఇబ్బందులు పడుతున్న కార్మికులు

## పెరిగిన ధరలతో బతుకు భారం

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

కష్టజీవులకు కనీస వేతనం కలగానే మిగిలిపోతోంది. కష్టానికి తగ్గ వేతనం దక్కక శ్రమ దోపిడీ బారిన పడుతున్నారు. 2010లో నిర్ణయించిన కనీస వేతనాలే కష్టజీవులు, అసంఘటిత రంగ కార్మికులకు నేటికీ అమలవుతున్నాయి. 2017కి ముందే జరగాల్సిన కనీస వేతన సవరణ నేటికీ అమలుకు నోచుకోవట్లేదు. ఈ ఏడున్నరేళ్లలో నిత్యావసర సరుకులు, సేవల ధరలు 200 శాతానికి పైగా పెరిగాయి. ఫలితంగా కార్మికుల జీవన వ్యయం అనేక రెట్లు పెరిగింది. అయినా కార్మికుల వేతనాలు మాత్రం పెంపునకు నోచుకోలేదు. 2014 తరువాత కనీస వేతన సవరణలేకపోవడంతో కార్మికులు ఆందోళన చేపట్టారు. దీంతో అప్పటి టీడీపీ ప్రభుత్వం 2018లో వేతన సవరణపై కసరత్తు ప్రారంభించింది. పెరుగుతున్న ధరలు, జీవన ప్రమాణాల ఆధారంగా వేతన సవరణకు సంబంధించి నివేదికను సిద్ధం చేయాలని సలహా మండలిని ఆదేశించింది. ఆ సలహా మండలి ఛైర్మన్ రామ్మోహన్‌రావు నేతత్వంలోని బృందం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించింది. కార్మికులు, సంఘాలతో సమావేశాలు నిర్వహించింది. కనీస వేతనాన్ని రూ.21 వేలకు పెంచాలని కార్మిక సంఘాలు ముక్తకంఠంతో నినదించాయి. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్లను నమోదు చేసి, సలహా సంఘం వేతన సవరణపై నివేదికను సిద్ధం చేసింది. సరిగ్గా అదే సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఆ ప్రక్రియ ఆగిపోయింది. 2019 ఎన్నికల్లో నెగ్గిన వైసీపీ అధికారం చేపట్టాక కనీస వేతన సవరణ అటకెక్కించింది. కనీస వేతన సలహాబోర్డు నివేదికను బుట్టదాఖలు చేసింది. ఐదేళ్లూ ఆ ఊసే ఎత్తలేదు.

**లక్షలాది మంది ఎదురుచూపు..**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్షలాది మంది అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారు. వీరంతా వ్యవసాయం, అనుబంధ రంగాల్లో దిన కూలీలు, నిర్మాణ రంగ కార్మికులు, ఇటుక బట్టీలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, దుకాణాలు, ప్రైవేటు కంపెనీలు, ఆస్పత్రుల్లో పనిచేస్తున్నారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, జీవన వ్యయాల పెరుగుదలను అధ్యయనం చేసి, కార్మికులతో చర్చించి తదనుగుణంగా ప్రభుత్వానికి సిఫార్సులు చేసేందుకు వేతన సవరణ సలహా బోర్డును ఏర్పాటు చేశారు. వేతన సవరణ సలహా బోర్డు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సూచనలు ఇస్తుంటుంది.

భవన నిర్మాణ కార్మికులు

**కేంద్ర ప్రభుత్వం సవరణ..**

తాజాగా కేంద్ర ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాన్ని సవరించినట్లు వార్తలు ప్రముఖంగా వచ్చాయి. తాజా సవరణ ప్రకారం నిర్మాణం, స్వీపింగ్, క్లీనింగ్, లోడింగ్, అన్‌లోడింగ్ పనిచేసే నైపుణ్యంలేని కార్మికులకు కనీస వేతనం రోజుకు రూ.783, నెలకు రూ.20,358, సెమీ స్కిల్డ్ కార్మికులకు రోజుకు రూ.868, నెలకు రూ.22,568, నైపుణ్యం కలిగిన కరికల్, నిరాయుధ వాచ్‌మెన్ రోజుకు రూ.954, నెలకు రూ.24,804కు పెంచినట్లు కేంద్ర కార్మిక కమిషనర్ వెబ్‌సైట్‌లో సమాచారం ఉంచారు. ఇది ఎక్కడా అమలు కావడం లేదు. దీనిపై కార్మికలకు కూడా అవగాహన లేదు. కనీస వేతన నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వాల చేతుల్లో ఉండటంతో వారంతా కనీస వేతన సవరణ చేయాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

**నిద్రావస్థలో కార్మికశాఖ..**

కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కార్మిక శాఖ నిద్రావస్థలో మునిగిపోయింది. కార్మికులకు కనీస వేతనం దక్కక శ్రమ దోపిడీకి గురవుతున్నా కార్మిక శాఖ ఎంత మాత్రం పట్టించుకోవడం లేదు. కార్మికుల తరపున వేతన సవరణ బోర్డుకు సమస్యను నివేదించడంగానీ, అధికారులపై ఒత్తిడి తేడవంగానీ చేయడం లేదు. కనీసం ప్రభుత్వాల ప్రకటనలు, చట్టాలను కూడా కార్మికుల దష్టికి తీసుకెళ్లడం లేదు. వేతన సవరణ బోర్డు నిర్లక్ష్యం, కార్మిక శాఖ నిస్తేజం కారణంగా ఉమ్మడి జిల్లాలో లక్షల మంది అసంఘటిత రంగ కార్మికులకు అన్యాయం జరుగుతోంది. ఇప్పటికీ గతంలో నిర్ణయించిన రూ.14 వేలే అధికారిక కనీస వేతనంగా కొనసాగుతుండడంతో వారికి శ్రమకు తగ్గ ఫలితం దక్కడంలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో మళ్లీ కార్మికుల్లో వేతన సవరణ ఆశలు ఊపిరి పోసుకున్నాయి. 2018లో కూటమి ప్రభుత్వంలో సిద్ధం చేసిన నివేదిక ఆధారంగా ఏడేళ్లలో వాటిల్లిన మార్పులను దష్టిలో ఉంచుకుని, కనీస వేతన సవరణ చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**కనీస వేతనం అమలు చేయాలి**

**- యలగాల వెంకటేశ్వర్లు, బేల్దారీ మేస్త్రీ, యర్రగొండపాలెం**

కనీస వేతనం అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారు. రోజంతా కష్టపడ్డా రూ.600లకు మించి రావడం లేదు. ఇదే సమయంలో నిత్యావసర ధరలు ఆకాశానంటుతున్నాయి. చాలీచాలనీ వేతనంతో కుటుంబ పోషణ భారంగా మారింది. కనీస వేతనం అమలు చేసి ఆదుకోవాలి.

**కార్మికుల శ్రమను దోచుకుంటున్నారు**

**- షేక్ మియా, అసంఘటిత రంగ కార్మికుడు, యర్రగొండపాలెం**

కార్మికుల శ్రమను దోచుకుంటున్నారు. కార్మికుల సంక్షేమం గురించి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. దీంతో అసంఘటిత రంగ కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం లేక ఇబ్బందులు పడుతున్నారు. వెట్టి చాకిరీ చేస్తున్నప్పటికీ కుటుంబాలను పోషించుకోలేక పోతున్నాం.

**వేతన సవరణను అమలు చేసి కార్మికులను ఆదుకోవాలి**

**- డికెఎం రఫి, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేతన సవరణను అమలు చేయాలి. కార్మికులకు కనీస వేతనం వచ్చేలా చర్యలు చేపట్టాలి. కనీస వేతనం అమలు కాని కారణంగా వివిధ రంగాల్లో పని చేస్తున్న లక్షలాది మంది కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం వేతన సవరణను అమలు చేసి కార్మికులను ఆదుకోవాలి.

---

**పరిశ్రమలు, వ్యవసాయ రంగాల బలోపేతంతో**

# జిల్లా సమగ్రాభివృద్ధిపై దృష్టి

**- సిఎంకు వివరించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా**

**ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్**

పరిశ్రమలు, వ్యవసాయం, అనుబంధ రంగాల బలోపేతం ద్వారా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేలా దృష్టి సారించినట్లు కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ప్రకాశం జిల్లాపై రూపొందించిన విజన్ డాక్యుమెంటులో ఈ అంశాలను ప్రధానంగా ప్రస్తావించినట్లు ఆమె చెప్పారు.

**పరిశ్రమలు:** పామూరులో నిమ్జ్, దొనకొండలో ఇండస్ట్రియల్ ఏరియాను అభివద్ధి చేయటం ద్వారా జిల్లాను పారిశ్రామికంగా ముందుకు తీసుకెళ్లవచ్చని కలెక్టర్ తెలిపారు. హైవే, నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైను ఈ ప్రాంతం నుంచి వెళుండటం సానుకూల పరిణామమన్నారు.

**ఆక్వాకల్చర్:** కొత్తపట్నం వద్ద ఫిషింగ్ హార్బర్ రావడంతో మత్స్యకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పాలేరు, ముసి నదులను అనుసంధానం చేస్తే ఆక్వాకల్చర్ మరింత అభివద్ధి చెందుతుందన్నారు. ఇందుకు రూ.75 కోట్ల వరకు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆమె కోరారు.

**పాడి పరిశ్రమ :** గతంలో ప్రకాశం జిల్లాకు తలమానికంగా నిలిచిన ఒంగోలు డెయిరీ పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ కోరారు. స్వయం సహాయక సంఘాల మహిళలను లక్షాధికారులుగా చేయడానికి, ముఖ్యంగా ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామికవేత్తగా ఎది గేలా చూడాలన్న ప్రభుత్వ ఆలోచనలను మరింతగా ముందుకు తీసుకు వెళ్ళటా నికి డెయిరీ పునరుద్ధరణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

కలెక్టర్ తమీమ్ అన్సారియా

**వ్యవసాయం:** జిల్లాలో పత్తి, పొగాకు, కంది, శనగ పంటల దిగుబడిని పెంచ డంతో పాటు ప్రకతి సేద్య విధానాన్ని మరింత ప్రోత్సహించేందుకు ఉన్న అవకాశాలను పవర్ పాయింట్ ప్రజెం టేషన్‌లో వివరించినట్లు కలెక్టర్ తెలి పారు. కరువు పరిస్థితుల్లోనూ పంటలపై పెద్దగా ప్రతికూల ప్రభావం పడకుండా 'ఫెర్టిగేషన్' టెక్నాలజీతో సేద్యాన్ని ముందుకు తీసుకువెళ్లడంపై దష్టి సారించినట్లు తెలిపారు. పశ్చిమ ప్రాంతంలో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.

**గోదాములు:** జిల్లాలోని ఖాళీ గోదాములను అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి వాణిజ్య సంస్థలు లాజిస్టిక్ హబ్స్ గా వినియోగించుకునేలా దష్టి సారించామన్నారు. ఆయా సంస్థలకు చెన్నై, హైదరాబాదులో ఇలాంటి హబ్స్ ఉన్నాయని తెలిపారు.

**ఇరిగేషన్:** జిల్లాకు ప్రధాన నీటి వనరుగా నిలువనున్న వెలిగొండ ప్రాజెక్టును సత్వరం పూర్తి చేయటం ద్వారా జిల్లాలో సాగు, తాగునీటి అవసరాలకు ఎలాంటి సమస్య ఉండదన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కలెక్టర్ కోరారు.

**విద్య:** జిల్లా ముద్దుబిడ్డ ప్రకాశం పంతులు పేరుతో ఏర్పాటు చేసిన ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయానికి పూర్తిస్థాయిలో సిబ్బందిని కేటాయించి బలోపేతం చేయాల్సి ఉన్న అవసరాన్ని కలెక్టర్ ప్రస్తావించారు. సొంత క్యాంపస్ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని, ట్రిపుల్ ఐటి కోసం కూడా నిధులు కావాలని ఆమె కోరారు.

**పర్యాటకం:** స్వర్ణాంధ్ర– 2047 విజన్ డాక్యుమెంటులో ప్రస్తావించిన పర్యాటక అభివద్ధి ప్రణాళికలో ప్రకాశం జిల్లాకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ఉన్న తీర ప్రాంతం, ఆధ్యాత్మిక కేంద్రాలు, చారిత్రక విశిష్టత కలిగిన మానవ నిర్మిత కంభం చెరువు వంటి అంశాలను కలెక్టర్ తన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో ప్రస్తావించారు.

**నైపుణ్యాభివృద్ధి:** మానవ వనరులు పుష్కలంగా ఉండటంతో వారి ఆసక్తి మేరకు వివిధ రంగాలలో తగిన నైపుణ్యం కల్పించడం కోసం ప్రస్తుతం చేపట్టిన చర్యలు , భవిష్యత్తు ప్రణాళికలను కలెక్టర్ వివరించారు.

**రియల్ ఎస్టేట్ :** జిల్లా నుంచి జాతీయ, రాష్ట్ర రహదారులు, రైలు మార్గాలు వెళుతుండటంతో కనెక్టివిటీ పెరుగుతున్నదని, అమరావతికి దగ్గరలోనే ఉండటంతో రియల్ ఎస్టేట్ అభివద్ధి పథంలో సాగుతున్నదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని స్థానిక అవసరాలకు తగినట్లుగా మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా స్థిరాస్తి రంగం మరింత అభివద్ధి సాధిస్తుందన్నారు. ఈ దిశగా అవకాశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ సవివరంగా ప్రస్తావించారు.

---

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ప్రజాశక్తి-అద్దంకి**

రోడ్డు దాటుతున్న మహిళను ద్విచక్రవాహనం ఢీకొట్టిన ఘటనలో మహిళ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి మండలములోని చక్రాయపాలెం గ్రామం వద్ద జరిగింది. వివరాలలోకి వెళితే అద్దంకి పట్టణానికి చెందిన హుస్సేన్‌బి వంట పనులు చేయడానికి వెళ్లి పని ముగించుకొని అద్దంకి వచ్చే సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమాచార అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వం వైద్యశాలలకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సత్యంను పరామర్శిస్తున్న సీపీఎం నేతలు

## సిపిఎం నేత సత్యంకు పరామర్శ

**ప్రజాశక్తి-చీమకుర్తి**

సిపిఎం ప్రకాశం జిల్లా మహాసభల సందర్భంగా చీమకుర్తి మండలం, కూనంనేనివారిపాలెంలో సిపిఎం సీనియర్ నేత పమిడి సత్యనారాయణ (సత్యం)ను సిపిఎం కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ జాలా అంజయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సిద్ధయ్య, అంద్రా మాల్యాద్రి, సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య పరామర్శించారు.

మాకినేనికి నివాళులర్పిస్తున్న నేతలు

## పీడిత ప్రజల విముక్తికి 'మాకినేని' కృషి

**ప్రజాశక్తి-భట్టిప్రోలు**

పీడిత ప్రజల విముక్తి కోసం మాకినేని బసవ పున్నయ్య నిరంతరం కృషి చేశారని సిపిఎం భట్టిప్రోలు మండల కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ అన్నారు. దివంగత సిపిఎం నాయకులు మాకినేని జయంతి సందర్భంగా శనివారం భట్టిప్రోలు ప్రజాసంఘాల కార్యాలయంలో బసవపున్నయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బసవ పున్నయ్య ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకురాతి శ్రీనివాసరావు, నాయకులు జి.నాగరాజు, బి.నాగమల్లేశ్వరరావు, ఎస్.గోపాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

డి3 సెక్షన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఆదివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డిఈఈ కెవి.పాండురంగారావు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

**చీమకుర్తి:** ఆర్ఎల్ పురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు జరుగుతున్నందున ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ డిఈఈ మోహన్ రావు, ఏఈవీ శ్రీనివాసరావు తెలిపారు. బుధవాడ, ఆర్ఎల్ పురం, రామతీర్థం పరిధిలోని పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

కొండపి నియోజకవర్గంలోని పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి స్వామి

# పేదల ఆకలి తీర్చడం అభినందనీయం

**'అన్నసూక్తం' ఫుడ్ స్టాల్‌ను ప్రారంభించిన డీఎస్పీ మొయిన్**

**ఒక రూపాయికే భోజనం అందించనున్న నిర్వాహకులు**

ప్రజాశక్తి-వేటపాలెం

పేదల ఆకలి తీర్చాలన్న ఆలోచన అభినందనీయమని డీఎస్పీ ఎండీ మొయిన్ అన్నారు. వేటపాలెం మార్కెట్ సెంటర్‌లో ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ 100 డ్రీమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపాయికి భోజనం స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఫుడ్‌స్టాల్‌ను చీరాల డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ నిరుపేదల ఆకలి తీర్చడంలో ఉన్న సంతృప్తి ఎందులోనూ ఉండదన్నారు. ఇలాంటి కార్యక్రమాలను దీర్ఘకాలికంగా కొనసాగించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జట్టి సినిమా హీరో మాకినేని మురళీకృష్ణ, డైరెక్టర్ పిచ్చుక సుబ్రహ్మణ్యంలను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు ఉమ్మటి దక్షిణామూర్తి, ప్రతి వెంకట సుబ్బారావు, నాసిక వీరభద్రయ్య, బీరకాయ సురేంద్ర, కర్నేటి రవి, గౌరవ రమేష్, అడ్వకేట్ గోపాల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఫుడ్ స్టాల్‌ను ప్రారంభించిన డీఎస్పీ మొయిన్

# వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - చీరాల

అపోలో హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి అఖండమైన స్పందన లభించింది. 170 మందికి పైగా రోగులకు సేవలు అందించారు. డాక్టర్ రంగనాథ్ (ఆర్థోపెడిక్స్), డాక్టర్ గోపి వర్మ (జనరల్ మెడిసిన్) డాక్టర్ సజ్జ (దంతవైద్యం) సహా అపోలో హాస్పిటల్ చీరాల నిపుణుల బృందం సమగ్ర వైద్య పరీక్షలను అందించింది. పూర్తి రక్త పరీక్షలు, ఈసీజీ మరియు షుగర్ పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పలువురుకు చికిత్స కోసం అపోలో హాస్పిటల్ చీరాలకి సిఫార్సు చేశారు. అపోలో హాస్పిటల్ చీరాల జనరల్ మేనేజర్ గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించిన అపోలో హాస్పిటల్‌లో అధునాతన మౌలిక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవికిరణ్ మాట్లాడుతూ అపోలో హాస్పిటల్ సమాజానికి అత్యంత శ్రద్ధతో మరియు అతి తక్కువ ధరలతో, ముఖ్యంగా నిరుపేదలకు సేవ చేయడానికి కట్టుబడి ఉందన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

# లోక్‌అదాలత్‌లో 190 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించడానికి మూడు బెంచీలను ఏర్పాటు చేశారు. మొత్తం 190 కేసులను పరిష్కరించడం జరిగిందని గుంటూరు రెండవ అదనపు జిల్లా జడ్జి వై.నాగరాజా తెలిపారు. అందులో 14 సివిల్ కేసులు, 175 క్రిమినల్ కేసులు, 1 ప్రీలిటిగేషన్ కేసులను పరిష్కరించారు. మొత్తము ఒక రూ.కోటి 17 లక్షల మేర లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. న్యాయమూర్తులుగా గుంటూరు రెండో అదనపు జిల్లా జడ్జి శ్రీ వై.నాగరాజాతోపాటు, బాపట్ల అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం.పవన్ కుమార్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.వాణి, తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.పవన్ కుమార్ కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.సత్య ప్రసాద్, లోక్ అదాలత్ సభ్యులుగా బి.లీలా కృష్ణ, సిహెచ్.రామాంజనేయులు వ్యవహరించారు. సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అదాలత్‌లో పాల్గొన్న న్యాయమూర్తులు

**అద్దంకి:** పట్టణంలోని కోర్టు భవన సముదాయంలో ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్ శనివారం నిర్వహించారు. లోక్ అదాలత్‌లో 33 సివిల్ కేసులు రాజీ అయ్యాయి.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి

**నేడు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా**

ప్రజాశక్తి-మార్టూరు

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సోమవారం ఉదయం 10 గంటలకు తహశీల్దార్ కార్యాలయం దగ్గర నిర్వహించనున్న ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని మార్టూరు మండల కమిటీ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఈ.సాంబశివరావు, వి.కృష్ణమూర్తి కోరారు. మార్టూరులో శనివారం వారు మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, రెవెన్యూ రికార్డుల్లో తప్పులను సరిచేయాలని, అన్నదాత సుఖీభవ నిధులను వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రైతులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పెట్రోలు బంకును ప్రారంభిస్తున్న మంత్రి రవికుమార్

## పెట్రోల్ బంకును ప్రారంభించిన మంత్రి రవికుమార్

ప్రజాశక్తి-మేదరమెట్ల

మేదరమెట్లలో అద్దంకి రోడ్డులోని నార్త్ బైపాస్ జంక్షన్ వద్ద ఎం.ఆర్. ఫ్యూయల్ జంక్షన్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ ప్రతినిధులతో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. అనంతరం బోడపాటి సుబ్బారావు మనుమరాలికి జరిగే ఓణీల ఫంక్షన్ సందర్భంగా అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆ తర్వాత మేదరమెట్ల వాస్తవ్యులు గత ఆదివారం మార్టూరు మండలం అనుబట్లవారిపాలెం వద్ద ప్రమాదానికి గురైన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'బాపుడా' చైర్మన్‌గా నేడు సలగల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా సలగల రాజశేఖర్ బాబు ప్రమాణ స్వీకారం ఆదివారం నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. పట్టణంలో విద్యానగర్ మూడో లైన్‌లో ఎలిజిబెత్ బ్యారీ స్కూల్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కుమార్, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు హాజరవుతారని తెలిపారు. టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## షెడ్డు ప్రారంభం

ప్రజాశక్తి-వేటపాలెం

షెడ్డును ప్రారంభిస్తున్న దాతలు

మండలంలోని రాజ్యలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణ షెడ్డును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత కత్తుల చక్రవర్తి మాట్లాడుతూ తన తండ్రి కత్తుల మస్తాన్ రావు జ్ఞాపకార్థం తల్లి రాజేశ్వరమ్మ పేరున చుట్టూ ఎండకు వానకు ప్రదక్షిణలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి కల్పించే ఉద్దేశంతోనే షెడ్డు నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు పొగడదండ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం దేవస్థానంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కత్తుల చక్రవర్తి రూ.4.51 లక్షలతో షెడ్డు నిర్మాణానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. దాతలకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## స్నేహభావంతో మెలగాలి

ప్రజాశక్తి-పర్చూరు

ప్రతి ఒక్కరూ ప్రేమ, సహనం, త్యాగం, సేవాభావం కలిగి ఉండాలని కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం అన్నారు. మండలంలోని నూతలపాడు కవనెంట్ చర్చిలో మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఐ.జూపూడి మార్క్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శీలం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐక్యమత్యం కలిగి ఉండాలని సూచించారు. అనంతరం వికలాంగులకు వీల్ చైర్స్, దుప్పట్లు, మహిళలకు చీరలు, పాస్టర్లకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి.ప్రేమయ్య పి.సాల్మన్ చీరాలకు చెందిన చిట్టిబాబు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## సెమీ కండక్టర్‌పై అవగాహన

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సెమీ కండక్టర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ ఎం.శ్రీధర్ మాట్లాడుతూ 14 రోజులు ఎఫ్‌డిపి కార్యక్రమం విజయవంతంగా ముగిసిందన్నారు. ఎఫ్‌డిపి కోఆర్డినేటర్ డాక్టర్ జి.ఎర్రాని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎం.అప్పారావు, కోఆర్డినేటర్ కో కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు , డీన్ ఆర్అండ్‌డి డాక్టర్ అనిల్ కుమార్, డీన్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గురుమూర్తిని అభినందిస్తున్న నాయకులు

## గౌడ కార్పొరేషన్ చైర్మన్‌గా గురుమూర్తి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-పంగులూరు

రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్‌గా వీరంకి గురుమూర్తి శనివారం విజయవాడలోని లారీ అసోసియేషన్ హాల్లో ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తిని, డైరెక్టర్ జంపని రామచంద్ర గౌడ్‌ను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా గౌడ సంఘం నాయకులు బలగాని ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి తెల్లపాటి రాఘవరావు, గౌడ సంఘం అధ్యక్షులు వాకా రామ్ గోపాల్ రావు గౌడ్, గౌడ సాధికారిక కన్వీనర్ దాసరి హనుమంతరావు గౌడ్‌లతో పాల్గొన్నారు. గౌడ సామాజికవర్గ అభివృద్ధికి కార్పొరేషన్ ద్వారా కృషి చేయాలని వారు కోరారు.

## అభినందనలు తెలిపిన నాయకులు

**భట్టిప్రోలు:** రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గా శనివారం బాధ్యతలు చేపట్టిన వీరంకి గురుమూర్తిని భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన రాష్ట్ర టిడిపి బీసీ సెల్ కార్యదర్శి పులిమి డోల శివకుమార్ జిల్లా నాయకులు దీపాల శివప్రసాద్, దీపాల అమరేశ్వరరావు లు కలిసి అభినందనలు తెలియజేశారు. విజయవాడ లారీ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన అనంతరం డోల శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా పరిశీలిస్తున్న గురుమూర్తిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గౌడ కార్పొరేషన్ చైర్మన్ గా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

# కమ్యూనిస్టులపై భయంకర నిర్బంధం

## నిర్బంధాలను అధిగమించి.. బలపడిన కమ్యూనిస్టులు

**ప్రజాశక్తి-ఒంగోలు**

తెలంగాణాలో రైతాంగ సాయుధ పోరాటం సాగుతున్న కాలమది.. ఆంధ్ర ప్రాంతంలో కూడా ప్రజాపోరాటాలను విస్తరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. ఆంధ్రలో భూమి, కూలి, సామాజిక న్యాయం, పాలేళ్ల హక్కుల సాధన వంటి సమస్యలపై పోరాటాలు ఉధృతమయ్యాయి. స్థానిక భూస్వాములు, పెత్తందారులు, గ్రామాధికారులపై కమ్యూనిస్టు పార్టీ నేతత్వంలో ప్రజా ప్రతిఘటనలు ముమ్మరమయ్యాయి.

### సామాజిక న్యాయం కోసం సాగిన పోరాటాలు

తూర్పు నాయుడు పాలెం, ఆలకూరపాడు, ప్రాసంగులపాడు, కారుమంచి, పొందూరు, ఒకటేమిటి... జిల్లాలోని కోస్తా అంతటా ఊరుమ్మడి చెరువులు, బావులలో నీటి వినియోగంలో దళితులకు సమాన హక్కుల కోసం పోరాటాలు వెల్లువగా సాగాయి. భూస్వామ్య శక్తులు, కుల దురహంకారులు, అణగారిన వర్గాలపై బరితెగించి తలపడ్డారు. ఈ పోరులో కమ్యూనిస్టులు దళితులను అక్కున చేర్చుకున్నారు. మొత్తం గ్రామీణ పేదలను దళితులకు అండగా నిలబెట్టారు. కారుమంచిలో మేడికొండ నరసయ్య లాంటి వారు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామ బహిష్కరణకు గురయ్యారు. పశువులకు మేత లేదు. జనానికి పనులు లేకుండా ఒత్తిడి చేశారు. అయినా అంతిమ విజయం సామాజిక న్యాయ శక్తులనే వరించింది. కూలి రేట్లు పెంపు, పిచ్చుమానికలు రద్దు, బంజర్ల పంపిణీకై పోరాటాలు తదితర అంశాలు ఈ గడ్డపై వ్యవసాయ కార్మికులను ఐక్యం చేసి.. పోరు మార్గం పట్టించాయి.

ఫాసిస్టు యుద్ధకాలంలో కరువు కమ్మేసింది. దొంగ నిల్వలను వెలికితీసే ఉద్యమాలు కొత్తపట్నం, యర్రగొండ పాలెం తదితర ప్రాంతాలన్నింటా జరిగాయి. యువతకు ఆత్మరక్షణ ప్రక్రియలు, కుస్తీ పట్లు, వ్యాయామం, కర్రసాము వగైరా అంశాల్లో శిక్షణా కార్యక్రమాలు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నడిచాయి.

**రహస్య జీవితం-దళాల నిర్మాణం:**

1947 జనవరి 23 నుంచి ప్రకాశం ఆర్డినెన్స్ పేర కమ్యూనిస్టు ఉద్యమంపై నిషేధం విధించింది. తద్వారా పాలకుల నిర్బంధం పరాకాష్టకు చేరింది. స్థానిక పోలీ సులు చాలక, మలబారు పోలీసులను దింపారు. కమ్యూ నిస్టులు సమరశీలంగా ఉన్న వేటపాలెం, మైనంపాడు, నేరేడుపల్లి, కనిగిరి, పొందూరు, ఆలకూరపాడు, కొత్తపట్నం, కొణికి, తురిమెళ్ళ, నాగంపల్లి, పొట్లపాడు, కొండెపి, యర్రగొండపాలెం, కొత్తపల్లి పాలేలు తదితర ప్రాంతాలన్నింటా మలబారు పోలీసులు క్యాంపు పెట్టారు. 'గ్రామ రక్షణ' దళాల పేర గ్రామస్తులను సాయుధులను చేసి.. కమ్యూనిస్టులపైకి ఉసిగొల్పారు. ఆగ, మగ తేడా లేకుండా కనిపిస్తే కాల్చి వేసే ఉత్తర్వులు జారీ చేశారు.

1950 మధ్యకాలం నుండి పాలకులు, గ్రామ పెత్తందారులు కమ్యూనిస్టులపై వేట ముమ్మరం చేశారు. ప్రకాశం పంతులు, ఎన్.జి.రంగా, కల్లూరి చంద్రమౌళి, ప్రగడ కోటయ్య, దివి కొండయ్య చౌదరి, పిడతల రంగారెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులంతా ఈ దుర్మార్గానికి దోహదం చేశారు. కమ్యూనిస్టులను మట్టుబెట్టాలని బహిరంగ పిలుపునిచ్చారు. సైన్యాన్ని పంపాలని కేంద్రంపై ఒత్తిడి చేశారు.

ప్రజలపై తీవ్ర నిర్బంధం కొనసాగింది. రహస్య జీవనానికి కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది. దళాల నిర్మాణానికి ప్రాంతీయ కమిటీ ఏర్పాటైంది. కమిటీ కార్యదర్శి కొల్లా వెంకయ్య, మాదాల నారాయణస్వామి, పెరవల్లి శ్రీరాములు సభ్యులు. మైదాన ప్రాంతంలో ప్రజాసమస్యలపై ఉద్యమాలు నిర్మించటం, క్రిష్ణ, గుంటూరు, నెల్లూరు ప్రాంతాల నుండి దళ సభ్యుల రిక్రూట్‌మెంట్ ఈ కమిటీ కర్తవ్యం.

ఒంగోలు తాలూకా పొందూరు, ఆలకూరపాడు, మైనంపాడు, కారుమంచి, నర్సాయపాలెం, మార్లగుంట పాలెం, కూనంనేనివారి పాలెం, వజ్జిరెడ్డిపాలెం, దేవరం పాడు, ఉప్పుగుండూరు, కొణికి తదితర గ్రామాల్లో పోలీసు నిర్బంధం తీవ్రతరమైంది. దళ నిర్మాణానికి నాటి నెల్లూరు జిల్లాలో కనిగిరి, పొదిలి ప్రాంతాలు ఎంపిక చేశారు. కేంద్ర కార్యాలయం దొడ్డిచింతలలో ఏర్పాటైంది. గుంటూరు జిల్లాలోని ఒంగోలు తాలూకా నుండి కందుకూరు, పొదిలి, కనిగిరి తాలూకాల నుండి దళ సభ్యులను కనిగిరి

పంపేవారు. ఆ తాలూకాలో నాగంపల్లి, పేరారెడ్డిపల్లి, మంగాపురం, వింజవత్తిపాడు, చినారికట్ల, తన్నీరువారిపల్లి, కాట్రగుంట, తువ్వపాడు మున్నగు గ్రామాలు రక్షణ కేంద్రాలుగా ఉన్నాయి. చిన్నారికట్ల, మంగాపురం, కొనకనమిట్ల పార్టీకి బలమైన కేంద్రాలుగా మారాయి.

దర్శి తాలూకా కామ్రేడ్స్ పల్నాటి ఏరియా పరిధిలోకి వెళ్లారు. వేటపాలెం ప్రాంతపు కామ్రేడ్స్ కస్తూరి కుటుంబ రావు, సజ్జా సూర్యబాలానందం, బండారు వెంకటేశ్వర్లు తదితరులు కుందేరుననుసరించి సముద్రతీరపు సరవి తోటల్లో రక్షణ పొందారు. యద్దనపూడి గంగయ్య, పోతురాజు తదితరులు నెల్లూరు ప్రాంతంలో ఉన్నారు. పొట్లపాడు ప్రాంత కామ్రేడ్స్ పలుకూరి ముసలయ్య తదితరులు నల్లమల దళాల్లోకి వెళ్లారు.

బాధ్యులు- బాధ్యతలు :

కనిగిరికి చేరిన 60 మంది దళ సభ్యులు గ్రామాలలో రైతులుగా, రైతు కూలీలుగా మెలిగేవారు. ప్రజల్లో చైతన్యాభివద్ధికి కషి చేసేవారు. వారికి దొడ్డిచింతల వద్ద గల తువ్వ మైదానంలో పోరాట పద్ధతుల్లో శిక్షణ, దేవిరెడ్డిపల్లిలో రాజకీయ శిక్షణా తరగతులు జరిగేవి. నాగంపల్లిలో డాక్టర్ శేషాచార్యులు వైద్య శిబిరం నిర్వహించేవారు. దొడ్డిచింతలలోని ఏరియా కార్యాలయం బాధ్యుడుగా కూనంనేని రాములు, దళాలకు ఏరియా కమాండర్‌గా నల్లూరి అంజయ్య ఉన్నారు.

పెరిగిన నిర్బంధం, హత్యాకాండ :

మైనంపాడు, ప్రాసంగులపాడు, నేరేడుపల్లి తదితర గ్రామాల్లో ప్రజాకంటకుల దుర్మార్గాలను ప్రతిఘటించారు. అందుకు ప్రతిగా మలబారు పోలీసులచే అమానుష హత్యాకాండ జరిగింది. అనేక మంది కార్యకర్తలను కాల్చి చంపారు. వేటపాలెం కామ్రేడ్స్ కస్తూరి కుటుంబరావు, సజ్జా సూర్యబాలానందం, బండారు వెంకటేశ్వర్లు ; మైనంపాడు కామ్రేడ్స్ మాదాల కోటయ్య, మాదాల నరసయ్య; పెదిర్లపాడు కామ్రేడ్ కాకుమాను వెంకటేశ్వర్లు; కొణికి కామ్రేడ్ తిమ్మరాజు లక్ష్మీనారాయణ; యద్దనపూడి కామ్రేడ్స్ పోతురాజు, గంగయ్యను హతమార్చారు. కొండపిలో దళ కమాండరు నల్లూరి అంజయ్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

నల్లమల అడవులకు దళాల తరలింపు:

నిర్బంధకాండ తీవ్రమైన పరిస్థితిలో కనిగిరి నుండి 33 మంది దళ సభ్యులు రెండు దళాలుగా రక్షణ నిమిత్తం నల్లమల అటవీ ప్రాతానికి తరలివెళ్లారు. ఒక దళం కంభం తాలూకా తురిమెళ్ల గుండా గుజ్జుల యల్లమందారెడ్డి, మండ్ల సుబ్బారెడ్డి నాయకత్వంలో 25 మంది తురిమెళ్ల గుండా నల్లమలకు చేరారు. రెండవ దళం గురుస్వామిరెడ్డి నాయకత్వంలో తవ్వపాడు మీదుగా నల్లమలకు చేరుకున్నారు.

మూడు జోన్లుగా దళాలను విభజించారు. కంభం జోనుకు కోటపాటి గురుస్వామిరెడ్డి, నందికొట్కూరు జోన్‌కు కొంగర కోటయ్య, సెంటరు ఏరియా కమిటీకి గుజ్జుల యల్ల మందారెడ్డి, మండ్ల సుబ్బారెడ్డిని బాధ్యులుగా నియమిం చారు. వారికి మిలిటరీ శిక్షణ నిచ్చేందుకు జనరల్ కమాండ్ చౌదరి వచ్చారు. ప్రాథమిక వైద్యం శేషాచార్యులు అందించారు.

అడవిలో ఆహారం:

పశువుల కాపరులు, చెంచులు, లంబాడీలు అడవిలో కామ్రేడ్స్‌కు ఆహారం అందించేవారు. పోలీసు గాలింపులు పెరిగి అదీ సాధ్యం కానప్పుడు చింతకాయలు కోసుకొని చారుపెట్టుకొని తాగి కడుపునింపుకునేవారు. అక్కడి కుంటలు, చలమల్లోని నీటిని తాగేందుకు, స్నానాలు, బట్టలు తుక్కునేందుకు వినియోగించేవారు. వర్షంలో కూడా తడుస్తూ అక్కడి బండల మీదనే పడుకుని నిరీక్షించేవారు. మ్యాప్‌ల ద్వారా పోలీసులు నీటి వనరులను గుర్తించేవారు. దళాలను వెంటాడేవారు. అంతే వేగంగా కదిలి దళాలు ఆత్మరక్షణకు ఉపక్రమించేవి.

దళాల కర్తవ్యం:

అటవీ ప్రాంత ప్రజలతో సంబంధాలు నెలకొల్పుకోవాలి. భూస్వాముల గోడౌన్‌లపై దాడిచేసి ధాన్యాన్ని పేదలకు పంచిపెట్టాలి. పేదలచే రాయించుకున్న ప్రాంసరీ నోట్లు, తాకట్టు పత్రాలను కాల్చేయాలి. పార్టీ ఆదేశానికి అనుగుణంగా దళాలు ఎర్రగొండపాలెం ప్రాంత కొలుకుల గ్రామంలో భూస్వాముల గోడౌన్‌లపై దాడిచేసి ధాన్యాన్ని పేదలకు పంచాయి. 1950 జులై 10న పుల్లలచెరువు, గడివేముల పోలీస్‌స్టేషన్లు, అటవీ కార్యాలయాలపై దళాలు దాడి చేశాయి. కొన్ని ఆయుధాలు, మందుగుండు సేకరించాయి. ఈ దళాలకు జవంగుల నాగభూషణం (సత్తెనపల్లి), తుపాకుల బసవయ్య (కంభం), కుమార గురవయ్య (ఎలనపాలెం-యర్రగొండపాలెం) నాయకత్వం వహించారు.

1951 నవంబరులో పార్టీ ఆదేశాన్ని అనుసరించి మారిన పాలసీకి అనుగుణంగా దళాలు మైదాన ప్రాంతాలకు తరలివెళ్లాయి.

కమ్యూనిస్టులు ఎన్ని నిర్బంధాలు ఎదురైనా ప్రజల కోసం ప్రజలతో మమేకమై పనిచేశారు.

**బలమైన ప్రజాపునాదితో ఎదిగిన కమ్యూనిస్టు ఉద్యమం**

ఈ స్రవంతులన్నీ కలిసి ఈ ప్రాంతంలో నాడు బలమైన ప్రజాపునాది గల కమ్యూనిస్టు ఉద్యమం వేలూనింది. రాష్ట్రంలో వర్గ పోరాటానికి తెరలేపింది కమ్యూనిస్టు పార్టీ. ఈ ప్రాంతంలో లోతైన వర్గ విభజనకు నాంది పలికింది. సమాజంలో నూతన ఉత్తేజం వెల్లివిరిసింది. ఈ మార్పులు పాలకవర్గం పునాదులను కుదిపేశాయి. వారి ఆధిపత్యాన్ని సవాలు చేశాయి. ఈ పరిణామాలు పాలకుల్లో కసిని పెంచాయి. కమ్యూనిస్టులను దుంప నాశనం చేసే కుట్రలకు పాలకవర్గం పాల్పడింది.

తరతరాలుగా అణగారిన వర్గాలైన దళితులు, బలహీనులు, నిరుపేదలలో పార్టీ వర్గ కసిని పెంచింది. వారిలో వర్గ పోరాట జ్వాలలను రగిల్చింది. ఈ పోరాటాల క్రమం నుండి వేలాది నూతన శక్తులు ఆవిర్భవించాయి. ఈ శక్తులనే ప్రజానాయకులుగా, పోరాట యోధులుగా కమ్యూనిస్టు పార్టీ తీర్చిదిద్దింది. నిర్మాణదక్షులుగా, ఉత్తమ ప్రచారకులుగా, కవులు, కళాకారులుగా ఎందరో ఎదిగారు. ఈ ప్రస్థానంలో పునాది వర్గాల నుండి పలువురు గ్రామం, తాలూకా, జిల్లా నాయకత్వ బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రాంతంలో ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పునరుజ్జీవానికి కమ్యూనిస్టు పార్టీ దోహదపడింది.

ఇంత జరిగాక ప్రజల హృదయాలలో ఎవరిస్థానం ఎక్కడ? 1952 మొదటి సార్వత్రిక ఎన్నికలలో పై ప్రశ్నకు స్పష్టమైన సమాధానం లభించింది. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని తెలుగు ప్రజలున్న ప్రాంతంలో కమ్యూనిస్టులు (41), కాంగ్రెస్ (40) కంటే ఒక సీటు ఎక్కువ. ఓట్ల రీత్యా కాంగ్రెస్‌దే ఆధిపత్యం. నేటి ప్రకాశం జిల్లాలో కమ్యూనిస్టులకు 7, కృషి కార్ లోక్ పార్టీ-2 (మార్కాపురం, చీరాల), కాంగ్రెస్ 2 (కంభం, కందుకూరు) సీట్లలో గెలుపునిచ్చారు. పార్టీ... కాంగ్రెస్... ఉత్తర నెల్లూరు ప్రాంతంలో 37 శాతం.

ప్రజలు కమ్యూనిస్టులను బ్రహ్మరథం పట్టారు. ఈ ప్రజాపునాది 1962 ఎన్నికల వరకూ సాగింది. 1964, 1968 చీలికల అనంతరం కమ్యూనిస్టు ఉద్యమం వెనుకపట్టు పట్టింది. వర్గ శక్తుల బలాలు తారుమారయ్యాయి. పాలకవర్గ పార్టీలు - కాంగ్రెస్, టిడిపిలు వెనుక జిల్లా శ్రామిక వర్గం సమీకృతమై ఉన్నది. ఎన్నికలలో వారిదే హవా.

ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రాంతంలో 1962 ఎన్నికలలో కమ్యూనిస్టులు, కమ్యూనిస్టులు బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. ఒంగోలు ఎంపీగా మాదాల నారాయణస్వామి, సంతనూతలపాడు ఎమ్మెల్యేగా తవనం చెంచయ్య, ఒంగోలు ఎమ్మెల్యేగా కమ్యూనిస్టులు బలపరిచిన డా..బివిఎల్ నారాయణ (స్వతంత్ర్య అభ్యర్థి), అమ్మనబ్రోలు ఎమ్మెల్మేగా సూదనగుంట శింగయ్య, చీరాల ఎమ్మెల్యేగా జాగర్లమూడి లక్ష్మీనారాయణ, పర్చూరు ఎమ్మెల్యేగా నరహరశెట్టి వెంకటస్వామి, అద్దంకి ఎమ్మెల్యేగా పాటిబండ్ల రంగనాయకులు విజయం సాధించారు. ఓటింగ్ 31 శాతంగా నమోదైంది.

ప్రస్తుతం పూలమ్మిన చోటే కట్టెలు అమ్మినట్లున్నది. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమం పరిస్థితి ప్రజాపునాది రీత్యా బలహీనపడింది. కానీ ఇప్పటికీ ప్రజలు కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తేనే తమ బతుకులు బాగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎర్రజెండా పార్టీలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని వారు కోరుతున్నారు. ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా కమ్యూనిస్టు ఉద్యమం ఆవిర్భవించాలని ఆశిస్తున్నారు. ప్రజల ఆకాంక్ష దిశగా ఎర్రజెండాల మధ్య ఐక్యత, ఐక్యకార్యాచరణ బలపడాలని సిపిఐ(ఎం) కోరుతోంది.

**( సేకరణ: ఈ సందర్భంగా ప్రచురించిన 3 వ్యాసాలు, సమాచారం 'ప్రకాశం జిల్లా అమరవీరుల అడుగుజాడలు' పుస్తకం నుంచి సేకరించబడింది.**

**రచయిత: వై.సిద్ధయ్య)**

అధ్యక్ష, ఉపాధ్యక్షులను అభినందిస్తున్న నాయకులు

## టిడిపి కార్యాలయంలో సన్మానం

**ప్రజాశక్తి-సిఎస్ పురం**

సిఎస్ పురం సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన తోట రామయ్య, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రాయని వెంకటేశ్వర్లును టిడిపి మండల నాయకులు స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిఎస్ పురం చెరువు అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో మండలంలోని 12 సాగునీటి సంఘాలను ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నట్లు తెలిపారు. సాగునీటి సంఘాలు ఏకగ్రీవం కావడానికి కృషి చేసిన టిడిపి కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు అందరూ తమ గ్రామాల్లో చెరువులను అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగిశెట్టి చిన్నమాల కొండయ్య, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, బొబ్బురి రమేష్, సిఎస్ పురం వైస్‌సర్పంచ్ పాములపాటి నరసయ్య, చావా శేఖర్, కె వెంకటకొండయ్య, నాగభూషణం పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘం పాలకవర్గం

## ఏకగ్రీవంగా ఎన్నిక

**ప్రజాశక్తి - కురిచేడు**

మండలంలోని 9 సాగునీటి సంఘాలకు శనివారం ఎన్నికలు నిర్వహించారు. అన్ని సంఘాలను తెలుగుదేశం కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా సొందం చేసుకున్నారు. మండలంలోని పడమర నాయుడుపాలెంలో రెండు సంఘాలు, పడమర వీరాయపాలెంలో రెండు సంఘాలు, కల్లూరు, ఆవులమంద, ముష్టగంగవరం, బయ్యవరం తదితర గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. నీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజలకు టిడిపి మండల అధ్యక్షుడు పిడతల నెమలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదానం ఏర్పాటు చేసిన దాత, కుటుంబ సభ్యులు

## మాలధారణ స్వాములకు భిక్ష వసతి అభినందనీయం

**ప్రజాశక్తి - సిఎస్ పురం**

మండల కేంద్రమైన సిఎస్ పురంలో పామూరు వెళ్లే రహదారిలోని అయ్యప్పస్వామి పీఠం వద్ద అయ్యప్ప, శివ, గోవిందా, ఆంజనేయ, భవానీ మాలధారణ దీక్షాస్వాములకు శనివారం మండలంలోని శీలంవారిపల్లె గ్రామానికి చెందిన తీకెనం గురుస్వామి, ఆళ్వారమ్మ కుటుంబ సభ్యులు బిక్ష వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిక్షదాతలను స్వాములు పీఠం శేషవస్త్రంతో సత్కరించి బిక్షదాతలు సుఖీభవ అని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు మాలధారణ స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.

# నీటి సంఘాలు అధికార పక్షానికి ఏకగ్రీవం

ఏకగ్రీవంగా ఎన్నికైన సాగునీటి సంఘం పాలకవర్గం

**ప్రజాశక్తి-దర్శి**

మండలంలోని 14 సాగునీటి సంఘాలకు ఏకగ్రీవంగా అధ్యక్ష, ఉపాధ్యక్షులను శనివారం ఎన్నుకున్నట్లు తహాశీల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. అబ్బయపాలెం ఛైర్మన్‌గా వీరిశెట్టి పాపారావు, ఉపాధ్యక్షులుగా బోద్దులూరి శేషమ్మ, దర్శి ఛైర్మన్‌గా ముప్పరాజు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా దరిణికోట చిన్నకాశయ్య, తూర్పువీరాయపాలెం ఛైర్మన్‌గా బోడపాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా సుది శ్రీను, తూర్పువెంకటాపురం ఛైర్మన్‌గా కొరివి నారాయణ, ఉపాధ్యక్షులుగా పేరం పోలిరెడ్డి, కట్టా శింగన్నపాలెం ఛైర్మన్‌గా అనుముల పెద్దకోనయ్య, ఉపాధ్యక్షులుగా రామిశెట్టి శ్రీనివాసరావు, కొర్లమడుగు ఛైర్మన్‌గా పోతిరెడ్డి సుజాత, ఉపాధ్యక్షులుగా ఐతం సుబ్బారావు, మొహిద్దీన్‌పురం ఛైర్మన్‌గా సందడి సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా ముప్పరాజు చలమయ్య, పాపిరెడ్డిపాలెం ఛైర్మన్‌గా లక్కు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా బోత్లా రమాదేవి, పొతకమూరు ఛైర్మన్‌గా బోగసముద్రం బాలకోటయ్య, ఉపాధ్యక్షులుగా కర్ణ యోగిమల్లయ్య, రాజుపాలెం-1 ఛైర్మన్‌గా కామిరెడ్డి వెలుగొండారెడ్డి, ఉపాధ్యక్షులుగా మల్లెబోయిన బ్రహ్మయ్య, రాజుపాలెం-1 ఛైర్మన్‌గా పనిదపు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఉన్నం రోశమ్మ, రాంచంద్రాపురం ఛైర్మన్‌గా మణికొండ మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులుగా మారేళ్ళ వెంకట రమణయ్య, సమంతపుడి ఛైర్మన్‌గా మద్దినేని రాంబాబు, ఉపాధ్యక్షులుగా మదుమంచి శ్రీను, తుమ్మెదలపాడు ఛైర్మన్‌గా కోట్ల వెంకటనరసమ్మ, ఉపాధ్యక్షులుగా వల్లెపు అనికుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకగ్రీవమైన అధ్యక్ష, కార్యదర్శులకు ధృవీకరణ పత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. ఆర్ఐ శ్రీనివాసరావు, డిటి వెంకటేశ్వర్లు, నీటి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

**సిఎస్ పురం :** మండలంలో శనివారం జరిగిన 12 సాగునీటి సంఘాలకు అధికార టిడిపి అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిఎస్ పురం సాగునీటి సంఘం చైర్మన్‌గా తోటరామయ్య, వైస్‌చైర్మన్‌గా రాయిని వెంకటేశ్వర్లు, వి బైలు సాగునీటి సంఘం చైర్మన్‌గా దేవిశెట్టి నారాయణ, వైస్‌చైర్మన్‌గా సారి గోపిచెన్నప్ప, నాయనపల్లి సాగునీటి సంఘం చైర్మన్‌గా యనమల నాగయ్య, వైస్‌చైర్మన్‌గా మూఢమంచు కొండమ్మ, రేగులచిలుక సాగునీటి సంఘం చైర్మన్‌గా కుక్క తిరుపతయ్య, వైస్‌చైర్మన్‌గా పాడే వెంకటేశ్వర్లు, డిజి పేట సాగునీటి సంఘం చైర్మన్‌గా పావని తిరుపతయ్య, వైస్‌చైర్మన్‌గా పాలుగొల్ల రఘురామిరెడ్డి, చింతలపాలెం సాగునీటి సంఘం చైర్మన్‌గా చోడ తిరుపతిరెడ్డి, వైస్‌చైర్మన్‌గా కుర్రా చిన్నవెలుగొండయ్య, పెదరాజుపాలెం సాగునీటి సంఘం చైర్మన్‌గా అట్లూరి సుబ్బలక్ష్మమ్మ, వైస్ చైర్మన్‌గా మేదేపల్లి మాధవరావు, కోయిలంపాడు సాగునీటి సంఘం చైర్మన్‌గా డి మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్‌గా టి తిరుపతయ్య, ఏ కొత్తపల్లి నీటి సంఘం అధ్యక్షులుగా మాఘం నరసయ్య, ఉపాధ్యక్షులుగా ముప్పాళ్ళ నరసరాజు, బోడావులదిన్నె నీటి సంఘం అధ్యక్షులుగా దాసరి మల్లికార్జున, ఉపాధ్యక్షులుగా యాన్నపెద్దయ్య, పెద్దగోగులపల్లి సాగునీటి సంఘం చైర్మన్‌గా బోరిగొర్ల ఎర్రగొండయ్య, వైస్ చైర్మన్‌గా ఏం మల్లికార్జున, ఏకునాపురం సాగునీటి సంఘం అధ్యక్షులుగా కేతనబోయిన పెద్దయ్య, ఉపాధ్యక్షులుగా కేతనబోయిన పార్వతమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోయిలంపాడు సాగునీటి సంఘం ఎన్నికల్లో తహాశీల్దార్ మంజునాథరెడ్డి పాల్గొన్నారు. మండలంలోని ఏకనాపురం సాగునీటి సంఘం ఎన్నికల్లో టిడిపి మండల అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య, సిఎస్ పురంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, వి బైలు గ్రామంలో మాజీ సర్పంచ్ నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, పెదరాజుపాలెంలో రామకృష్ణంరాజు, పెద్దగోగులపల్లి పి రవికుమార్, రేగులచిలుకలో సర్పంచ్ రమణయ్య, కృష్ణకుమారి పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**కొనకనమిట్ల :** మండలంలోని సాగునీటి చెరువు సంఘాలకు శనివారం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అంబాపురం సాగునీటి చెరువుకు అధ్యక్షులుగా ధూంపా కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా తమ్మిశెట్టి రామాంజనేయులు, చిన్నారికట్ల అధ్యక్షులుగా దేవిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా దగ్గుల జ్యోతి, తువ్వపాడు అధ్యక్షులుగా లక్ష్మయ్య, పెదారికట్ల అధ్యక్షులుగా గొంటూ యోగిరెడ్డి, ఉపాధ్యక్షులుగా మద్దూరి వెంకటరమణారెడ్డి, వద్ధిమడుగు అధ్యక్షులుగా ఎరువ గురవయ్య, ఉపాధ్యక్షులుగా కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, వాగుమడుగు అధ్యక్షులుగా అంబోరు చిన్నవెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కదం రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా తహాశీల్దార్ సురేష్, ఎంపిడిఓ ఈశ్వరమ్మ, ఆర్‌డబ్లుఎస్ ఎఇ ఎస్ జ్యోతి, మండల విద్యాశాఖ అధికారులు ఎస్‌కె డాంగేషరీఫ్, బరిగే నరసింహారావు, పిఆర్ ఏఇ శ్రీనివాస్‌రెడ్డిలు వ్యవహరించారు. ఎస్ఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

వి బైలు అధ్యక్షులుగా ఎన్నికైన నారాయణకు నియామక పత్రం అందజేస్తున్న మోహన్‌రావు

నీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులకు పత్రాలు పంపిణీ చేస్తున్న తహశీల్దార్ సురేష్

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ప్రగతి కనిపించాలి

**ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి**

కంప్యూటర్ అందిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

**ప్రజాశక్తి - వెలిగండ్ల**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో విద్యా పరంగా ప్రగతి కనిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, ఇమ్మడిచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన శనివారం సందర్శించారు. కస్తూరిబా బాలికల పాఠశాలకు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి దంపతుల పెళ్లిరోజు గుర్తుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి కంప్యూటర్ ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు రూ.25వేల విలువైన కంప్యూటర్‌ను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రత్యేక అధికారిని శ్రీరామ సుశీలకు అందించారు. అనంతరం ఇమ్మడి చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టడీ అవర్స్ పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. పాఠాలు అర్థమవుతున్నాయా! భోజనం సరిగా ఉందా! ఎంతమంది విద్యార్థులు ట్రిబుల్ ఐటీ సీటు సాధిస్తారని ఇష్టా గోష్టిగా విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి సులభతరంగా అర్థమయ్యేలా బోధించాలని చెప్పారు. మంచి మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యేలా చూడాలని అన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ విషయంలో రాజీ పడకుండా పోషకాలతో కూడిన ఆహారం అందించేటట్లు చూడాలని అన్నారు. పాఠశాలలకు ఏ అవసరమైన తనను సంప్రదిస్తే అవసరమైన సదుపాయాలు కలిపించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, వెలిగండ్ల ఎంపిటిసి చిలకల వెంకటేశ్వర రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ కారంపూడి వెంకటేశ్వర్లు, టి సుబ్రమణ్యం, పాఠశాల ప్రత్యేక అధికారిని శ్రీరామ సుశీల, ఉపాధ్యాయునీయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న గన్నవరం వంతెన పరిశీలన

**ప్రజాశక్తి - వెలిగండ్ల**

మండలంలోని గన్నవరం వంతెన నిర్మాణం 12ఏళ్లుగా నిలిచిపోవడంతో అసం పూర్తిగా ఉన్న వంతెనను ఉగ్ర నరసింహరెడ్డి శనివారం పరిశీలించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వంతెన నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆగిపోయిన వంతెన నిర్మాణానికి రూ.1.85 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. త్వర లో వంతెన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని గ్రామస్తు లకు తెలిపారు. అనంతరం ఇమ్మడి చెరువులో నీటి సంఘాలకు జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ పరిశీలిం చారు. అక్కడ ఉన్న నాయకులతో ముచ్చటించారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు ముక్కు పెద్దిరెడ్డి, గవదగట్ల పెదమాల కొండయ్య, గవదగట్ల హరికృష్ణ, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, పాప పెద్దకోటయ్య, రావి గురుస్వామి, చందా కాశిరెడ్డి, యేరువ చెంచిరెడ్డి ఉన్నారు.

గన్నవరం బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

# 'సాగునీటి సంఘాలు' ఏకగ్రీవం

## ఎన్నికైన వారిని అభినందించిన నాయకులు

**ప్రజాశక్తి-బాపట్ల**

బాపట్ల నియోజకవర్గంలో సాగునీటి సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికలు జరిగాయి. గుడిపూడి నీటి సంఘానికి అధ్యక్షుడిగా గరికపాటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా బొంత గొర్ల తిరుపతి రాయుడు, కంకటపాలెం-1 పి.ఉపేంద్ర రావు, రావిపూడి చెన్నకేశవరావు, కంకటపాలెం-2 బాపట్ల శ్రీను, కావూరి చిన అంకిరెడ్డి, మరుప్రోలు వారిపాలెం-1కు ఇమ్మడిశెట్టి మధుసూదనరావు, విచారపు మునీశ్వరరావు, మరుప్రోలువారి పాలెం-2కు కోకి జాలి రామిరెడ్డి, గవిని వెంకటేశ్వర్లు, పూండ్ల నీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా దాచేపల్లి గోపాలరావు, కొల్లి నాగేశ్వరరావు, తూర్పు బాపట్లలో మద్దిబోయిన సోమరాజు, తుళ్లూరి భవాని శంకర్రావు, చెరువు జమ్ములపాలెంలో నూతనపాటి రంగారావు, బోయిన సింగయ్య, మురుకొండపాడులో యర్రా సాంబశివరావు, నన్నపనేని శ్రీనివాసరావు, మూలపాలెంలో బెజ్జం భూషణం, ఊరి బండి సత్యనారాయణ, నరసాయ పాలెంలో మానం విజయ్ చంద్ర, కుర్రా రవీంద్ర, అప్పికట్లలో ఇనగంటి శ్రీకాంత్ బాబు, యడవల్లి వెంకటేశ్వర్లు, కర్లపాలెం మండలంలోని గణపవరంలో పులుగు పానకాలు రెడ్డి, గూడూరు మురళీకృష్ణ, కర్లపాలెం-1 దొప్పలపూడి రాజశేఖర్, బీసాబత్తిని నాగాంజనేయులు, కర్లపాలెం-2లో పెనుమత్స రంగరాజు, బొనిగల ప్రేమ్ పాల్, పిట్టలవానిపాలెం మండలం చందోలు-1 జాలాది వెంకట అశోక్, కొనికి నాగేశ్వర రావు, చందోలు-2 మహమ్మద్ ఇస్మాయిల్, చిరసాని వినయ్ కుమార్ రెడ్డి, అల్లూరు సంఘం అధ్యక్షులుగా బేతాళం అచ్యుత రామరాజు, పులుగు కృష్ణారెడ్డి, వీరితో పాటు మరో 10 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చీమకుర్తిలో అధ్యక్ష, ఉపాధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం

**చీమకుర్తి:** చీమకుర్తి ప్రాంతంలోని నీటి సంఘాల ఎన్నికలలో అన్ని ఏకగ్రీవం అయ్యాయి. సాగర్ మేజర్ కాలువల నీటి వినియోగదారుల సంఘాలకు జరిగిన ఎన్నికల్లో గోనుగుంట-1 అధ్యక్షునిగా పాలడుగు వెంకట నారాయణ, ఉపాధ్యక్షునిగా బత్తుల వెంకట్రావు, చీమకుర్తి నుంచి గోగినేని శ్రీనివాసరావు అధ్యక్షునిగా, కె.సురేష్ ఉపాధ్యక్షుడిగా, గోనుగుంట-2 అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా పూనాటి ఎలమంద, పాపినేని సుబ్బారావు, పిడతలపూడి అధ్యక్ష, ఉపాధ్యక్షుడిగా వేల్పుల వెంకటేశ్వర్లు, ఎం.నారాయణ, మైలవరం అధ్యక్షులుగా మన్నం శేషయ్య, ఉపాధ్యక్షులుగా ఎలమంద, బండ్లమూడి అధ్యక్షులుగా వి.చిన్న కోటయ్య, ఉపాధ్యక్షులుగా సుబ్బారెడ్డి, పల్లమల్లి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఏ.రాఘవయ్య, బి.రామచంద్రరావు, చంద్రపాడు నుంచి అధ్యక్ష ఉపాధ్యక్షుడిగా డి.వెంకట్రావు, పి.జయపాల్, ధేనువకొండ నుంచి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా పి.సుబ్బయ్య, జె.రామారావు, నేలటూరు నుంచి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా సిహెచ్ అంజయ్య, కె.వెంకటేష్ ఎన్నికయ్యారు. చెరువు సంఘాల ఎన్నికలలో చీమకుర్తి చెరువు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎ.శ్రీనివాసులు రెడ్డి, గొల్లపూడి నాగేశ్వరరావు, గోనుగుంట చెరువు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా నల్లూరిమధుబాబు, ఇసంపల్లి కాలేషా, బోసరపల్లి చెరువు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా బచ్చల తిరుపతి స్వామి, ఎం.సుబ్బారావు ఎన్నికయ్యారు. పులికొండ చెరువు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా టీ తిరుపతయ్య, సుబ్బా రావులు ఎన్నికయ్యారు. చంద్రుపాడు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా నల్లూరి రమాదేవి, కృష్ణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**కొండపి:** కొండపి మండలంలో ఆరు సాగునీటి సంఘాలు ఉండగా ఆరు సాగునీటి సంఘాలు ఏకగ్రీవం అయ్యాయి. తాటాకులపాలెం చెరువుకు గంగిరెడ్డి కోటేశ్వర్ రెడ్డి అధ్యక్షుడిగా, సిరిగిరి భీమారెడ్డి వైస్‌ప్రెసిడెంట్‌గా, ముప్పవరం చెరువుకు బొడ్డపాటి సుధాకర్ రావు ప్రెసిడెంట్‌గా, గంగిశెట్టి పున్నమ్మ వైస్‌ప్రెసిడెంట్‌గా, అలాగే కొండపి చెరువుకు మానికొండ వెంకటేశ్వర్లు ప్రెసిడెంట్‌గా, ముప్పరాజు గోపాలరావు వైస్ ప్రెసిడెంట్‌గా, పెట్లూరు-1 చెరువుకు కందిమల్ల లక్ష్మీనారాయణ ప్రెసిడెంట్‌గా, వేముల లక్ష్మీ

టంగుటూరులో ఎన్నికైన సభ్యులు

నర్సు వైస్‌ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే పెట్లూరు-2 చెరువుకు తానికొండ ఆంజనేయులు ప్రెసిడెంట్‌గానూ, లకు బాలయ్య వైస్‌ప్రెసిడెంట్ గాను, అలాగే పెట్లూరు-3 చెరువుకు వేముల మల్లికార్జున ప్రెసిడెంట్‌గా, చేరెడ్డి చెన్నయ్య వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన వారికి ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

**యద్దనపూడి:** మండలంలోని పూనూరు గ్రామ నీటి సంఘం అధ్యక్షుడిగా గన్నమనేని ప్రభాకరరావు ఎన్నికయ్యారు. శనివారం తహశీల్దార్ రవి కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఇతర సభ్యులుగా రామారావు, వీరయ్య, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, చౌదరి, సాంబశివ రెడ్డి, నాగేశ్వరరావు, శివ బాబు, ఈశ్వరమ్మ, చందనాల వెంకటేశ్వర్లు ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వసంతరావు, కార్యదర్శి శ్రీను పాల్గొన్నారు.

**టంగుటూరు:** జరుగుమల్లి మండలంలోని కామేపల్లి, గొంగటి రెడ్డిపాలెం, కె.బిట్రగుంట సాగునీటి సంఘం చైర్మన్లు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. కామేపల్లి మల్లెల ఆదిలక్ష్మి, గొంగతటి రెడ్డిపాలెం ఎమ్.చిన్నపరెడ్డి, కె.బిట్రగుంట చిమ్మిరి సురేష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణ మూర్తి, తహశీల్దార్ జనార్ధన్ పాల్గొన్నారు. కామేపల్లి ఎంపికైన ఆది లక్ష్మిని మాజీ సర్పంచి ఏలూరి రాంబాబు, టీడీపీ నాయకులు పోటు పెదబాబు, మల్లెల హరిబాబు, కె.బిట్రగుంట యర్రా కిరణ్ అభినందించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వీరిని మంత్రి స్వామి, ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అభినందించారు.

**పంగులూరు:** పంగులూరు మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. తహశీల్దార్ పి.సింగారావు ఎన్నికల సరళిని పరిశీలించగా, ఎస్ఐ వినోద్ బాబు శాంతిభద్రతలను పర్యవేక్షించారు. అన్నిచోట్ల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. కొండ మంజులూరు-1 నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడిగా కుక్కపల్లి ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా కరణం రామారావు, కొండ మంజులూరు-2 అధ్యక్షుడిగా వి.హరిబాబు, ఉపాధ్యక్షులుగా వజ్రాల కోటిరెడ్డి, పంగులూరు-1 అధ్యక్షుడిగా బాచిన వీరాంజనేయులు, ఉపాధ్యక్షుడిగా గొట్టిపాటి వీరాంజనేయులు, పంగులూరు-2 అధ్యక్షుడిగా బాచిన సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా రావూరి హరిబాబు, చందలూరు-1 అధ్యక్షులుగా అడ్డగడ హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా పాదర్తి చెంచయ్య, చందలూరు-2 అధ్యక్షులుగా చిలుకూరి రామాంజ నేయులు, అలవలపాడు సాగునీటి చెరువు నీటి సంఘం అధ్యక్షునిగా ఎర్రమనేని శివాజీ, ఉపాధ్యక్షులుగా చల్లా సురేంద్రనాథరెడ్డి, అద్దంకి-2 అధ్యక్షులుగా దూళిపాళ్ల వెంకటేశ్వర్లు, రామకూరు నీటి సంఘం అధ్యక్షులుగా రాయినినాగేశ్వర రావు, ఉపాధ్యక్షులుగా కమ్మ రామదాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**కొల్లూరు:** కొల్లూరు మండలంలోని అనంతవరం అధ్యక్షులుగా నాగల్లి రత్నబాబు, ఉపాధ్యక్షులుగా బొల్లుముంత వెంకటేశ్వరరావు, రావికంపాడు అధ్యక్షులుగా కాసరనేని మోహన్ రావు, ఉపాధ్యక్షులుగా బొందలపాటి రామ్మోహన్ రావు, కొల్లూరు అధ్యక్షులుగా యలవర్తి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా తాడేపల్లి శ్రీనివాసరావు, దోనేపూడి అధ్యక్షులుగా వెనిగళ్ళ నీలా కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా ఆరేపల్లి సుధాకర్ రావు, ఈపూరు అధ్యక్షులుగా మల్లంపాటి హరిబాబు, ఉపాధ్యక్షులుగా తలసిల బోస్ ఎన్నికయ్యారు.

**నాగులుప్పలపాడు:** మండలంలోని తిమ్మసముద్రం-1 అధ్యక్షులుగా బాలిన రాంమ్మూర్తి, ఉపాధ్యక్షులుగా కొండ్రగుంట శ్రీనివాసరరావు, తిమ్మసముద్రం-2 అధ్యక్షులుగా తేళ్ళ శేషుబాబు, ఉపాధ్యక్షులు యడ్లపల్లి వీరయ్య, అమ్మన బ్రోలు అధ్యక్షులుగా వలేటి పాండురంగారావు, ఉపాధ్యక్షు లుగా పోకూరి రవికిరణ్ ఎన్నికయ్యారు. 368 పెదగంజాం అధ్యక్షులుగా జాగర్లమూడి సాయి ప్రసాదు ఎన్నికయ్యారు.

**శింగరాయకొండ:** శింగరాయకొండ మండలంలో శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్నింటినీ ఏకగ్రీవం చేసుకుంది. సోమరాజుపల్లి-1 చైర్మన్‌గా మందలపు గాంధీచౌదరి, వైస్ చైర్మన్‌గా నర్రా రాంబాబు, సోమరాజుపల్లి-2 చైర్మన్‌గా వేల్పుల వెంకయ్య, వైస్ చైర్మన్‌గా శీలం వెంకట్రావు, బింగినపల్లి చైర్మన్‌గా పూడి రోసిరెడ్డి, వైస్ చైర్మన్‌గా నూకసాని సుధాకర్, పాకల-1 చైర్మన్‌గా బత్తుల రాజగోపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా వడ్లమూడి పౌల్ రాజు, కనుమల్ల చైర్మన్‌గా మలినేని సింగయ్య, వైస్ చైర్మన్‌గా తన్నీరు నారాయణ, కలికివాయ చైర్మన్‌గా గనిపినేని సీతారామయ్య, వైస్‌చైర్మన్‌గా వల్లెపు కోటేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన వారిని నాయకులు అభినందించారు.

**సంతమాగులూరు:** సంతమాగులూరులోని తంగేడు సాగునీటి సంఘం అధ్యక్షులుగా మాలెంపాటి వెంకటేశ్వర్లు (అబ్బాస్), ఉపాధ్యక్షులుగా గుండా శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

**మెదరమెట్ల:** బొడ్డువానిపాలెం 320 నీటి సంఘం అధ్యక్షులుగా పూసాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా పల్లపోతుల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. రావినూతల నీటి సంఘం అధ్యక్షుడిగా జాగర్లమూడి రామాంజనేయులు, ఉపాధ్యక్షుడిగా కొట్టే అశోక్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎంఈవో లాలం పున్నయ్య వ్యవహరించారు.

**భట్టిప్రోలు:** భట్టిప్రోలు మండలంలోని సురేపల్లి అధ్యక్షుడిగా వాకా పాపారావు, ఉపాధ్యక్షుడిగా షేక్ ఇమామ్ ఎన్నికయ్యారు. భట్టిప్రోలు అధ్యక్షులుగా ఎర్రం శెట్టి కరుణా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా డొక్కు శ్రీనివాసరావు, పెదపులివర్రు నీటి సంఘం అధ్యక్షులుగా గుత్త రవీంద్రబాబు, ఉపాధ్యక్షులుగా కె.వెంకటాద్రి ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల

నాగులుప్పలపాడులో నియామకపత్రం అందజేస్తున్న అధికారులు

అధికారి ధృవీకరణ పత్రం అందజేసి అభినందించారు.

**బల్లికురవ:** మండలంలోని బల్లికురవ సాగునీటి సంఘానికి కొంతసేపు హైడ్రామా నడిచినప్పటికీ చివరికి ఏకగ్రీవం అయింది. గుంటుపల్లి లిఫ్ట్ కెనాల్ అధ్యక్షులుగా కోయి పేరయ్య, ఉపాధ్యక్షులుగా పెద్ది చిన్న వెంకటరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నల్ల వాగు ట్యాంకు కెనాల్ అధ్యక్షులుగా దర్శి రామస్వామి, దూళిపాళ్ల అంజయ్య ఎన్నికయ్యారు. గుంటుపల్లి ట్యాంక్ అధ్యక్షులుగా దొడ్డాల విజయకుమార్ ఉపాధ్యక్షులుగా పోపూర్ నాగర్జున ఎంపికయ్యారు. చెన్నుపల్లి చిన్న నీటి ట్యాంక్ కెనాల్ అధ్యక్షులుగా యాగంటి సింగరయ్య, ఉపాధ్యక్షులుగా దోప్పలపాడు వెంకట్రావు ఎన్నికయ్యారు. చెన్నుపల్లి ముక్తేశ్వరం సాగర్ కెనాల్ అధ్యక్షులుగా మందపాటి పద్మావతి, ఉపాధ్యక్షుడిగా నాగళ్ళ శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. కొని దేన చెరువు కెనాల్ అధ్యక్షులుగా అడవి వీరయ్య, ఉపాధ్యక్షులుగా షేక్ మీరావలి ఎంపికయ్యారు.

**అద్దంకి:** అద్దంకి నియోజకవర్గంలో జరిగిన 35 మేజర్ ఇరిగేషన్, 14 సాగునీటి చెరువు సప్లయ్ ఛానల్ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో టీడీపీ మద్దతుదారులు అన్ని స్థానాలు ఏకగ్రీవంగా గెలుచుకున్నారు. ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లను మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందించారు.

**మద్దిపాడు:** మండలంలో నాగార్జున సాగర్ కుడికాలువ పరిధిలోని మేజర్ ఇరిగేషన్ నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. లింగంగుంట నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా పాలెపు రమేష్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా బెజవాడ శ్రీనివాసరావు, నేలటూరు అధ్యక్షులుగా చెరుకూరి అంజయ్య, ఉపాధ్యక్షులుగా కుంచాల వెంకటేష్, దొడ్డవరం అధ్యక్షులుగా గోరంట్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా మండేపూడి రామాంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**పర్చూరు:** పర్చూరు మండలంలోని ఉప్పుటూరు-1 సంఘం అధ్యక్షులుగా కొల్ల మురళీ కృష్ణ, ఉపాధ్య క్షులుగా కత్తి చంద్రరావు, ఉప్పుటూరు-2 అధ్యక్షులుగా ముప్వా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా షేక్ మొహిద్దిన్ షా, రమణాయపాలెం అధ్యక్షులుగా రావి వెంకట శివయ్య, ఉపా ధ్యక్షులుగా వెంకటేశ్వరరెడ్డి, నూతలపాడు అధ్యక్షులుగా విన్న కోట

నామినేషన్ వేస్తున్న మందలపు గాంధీ చౌదరి

పెద్దన్న, ఉపాధ్యక్షులుగా యోగా నంద రెడ్డి ఎన్నికయ్యారు.

**టంగుటూరు:** టంగుటూరు మండలంలోని కొణిజేడు సంఘం ఎన్నికలు రామా గోపి ఆధ్వర్యంలో ఏకగ్రీవం అయ్యాయి. కొణిజేడు-1 అధ్యక్షులుగా రామా సీతారామయ్య, ఉపాధ్యక్షులుగా పుట్టా బ్రహ్మయ్య, 381 అధ్యక్షులుగా రామా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా పొనుగుపాటి కళ్యాణ కృష్ణ, 384 అధ్యక్షులుగా రావి వెంకటరావు, ఉపాధ్యక్షులుగా మక్కెన నాగేశ్వరరావు, కందులూరు అధ్యక్షులుగా బుల్లినేని వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా ఉప్పుటూరి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**మార్టూరు రూరల్:** మార్టూరు మండలంలోని నాగరాజుపల్లి సాగునీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా తాటి ఆంజనేయస్వామి, కుమ్మరి సుబ్బారావు, ఇసుక దర్శి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కల్లూరి వెంకటేశ్వర్లు, శానంపూడి వెంకటేశ్వర్లు, జొన్నతాళి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా మానం సాయిబాబు, ఉప్పలపాటి సీతారామరాజు, కోనంకి-1 అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా వీరవల్లి శ్రీరాములు, గుద్దంటి ఆదినారాయణ, ఉప్పలపాటి చక్రపాణి, గోనుగుంట్ల రామారావు, బొల్లాపల్లి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కారణం మారుతి వర ప్రసాద్, కట్టా భూషయ్య, కోలలపూడి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా తేలప్రోలు సుబ్బారావు, నందల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అద్దంకి ఈఈ సి.మురళి మోహన్ తెలిపారు.

**చెరుకుపల్లి:** చెరుకుపల్లి మండలంలో ఆరుంబాక ఛానల్ సాగునీటి సంఘం అధ్యక్షునిగా ఎంఆర్‌కె మూర్తి, ఉపాధ్యక్షుడిగా పులి రుద్ర నాగేశ్వరరావు, గూడవల్లి నడింపల్లికి చెందిన గంగయ్య ఛానల్ అధ్యక్షునిగా గోగినేని రామాంజనేయులు, ఉపాధ్యక్షునిగా విచారపు వీరయ్య, వెల్లటూరు ఛానల్ అధ్యక్షునిగా ఉప్పాల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా అవ్వారు సత్యనారాయణ, ఇంటూరు కావూరి ఛానల్ ఉపాధ్యక్షునిగా సుఖవాసి వాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**ముండ్లమూరు:** మండలంలోని ఈదర-1 నీటి సంఘానికి బొప్పాడి వీరాంజనేయులు, ఈదర-2కు పొన్నం వెంకట నాగేశ్వరరావు, జమ్మలమడక నీటి సంఘానికి నిడమానూరి కాజారావు, వేముల-2 నీటి సంఘానికి బేతా కోటిరెడ్డి, వేముల బండ నీటి సంఘానికి కంచుమాటి శ్రీను, ఉమామహేశ్వరపురం నీటి సంఘానికి కంచుమాటి నాగేశ్వంరావు, పోలవరం-1 నీటి సంఘానికి ముప్పాళ్ళ కోటేశ్వరరావు, మారెళ్ళ నీటి సంఘానికి వట్టిగొర్ల ఏడుకొండలు, పోలవరం-2 నీటి సంఘానికి వట్టిగొర్ల కోటేశ్వరరావు, తూర్పు కంభంపాడు నీటి సంఘానికి ఉన్నము పరిపూర్ణయ్య, పోలవరం చెరువు నీటి సంఘానికి రావెళ్ళ శ్రీనివాసరావు, నూజెల్లపల్లి చెరువు నీటి సంఘానికి కిలారి లక్ష్మీనారాయణ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రజానగరం మేజర్ పరిధిలో పులిపాడు నీటి సంఘానికి గనపం వెంకటేశ్వర రెడ్డి, పెద్ద ఉల్లగల్లుకు కొల్లేటి చలపతిరావు, చింతలపూడికు కాటూరి ప్రసాదు, ముండ్లమూరుకు కంకణాల వెంకట్రావు, వేముల-1కు వియ్యాల శ్రీను అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

**చీరాల:** చీరాలలోని ఈపురుపాలెం నీటి సంఘం ప్రెసిడెంట్‌గా చప్పిడి పోలయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా కీర్తి వెంకట్రావు, చీరాలలో ప్రెసిడెంట్‌గా చింతలచెరువు బెంజిమెన్, వైస్ ప్రెసిడెంట్‌గా బక్కా సుబ్బారెడ్డి, గవినివారిపాలెం ప్రెసిడెంట్‌గా నక్కల నాగరాజు, వైస్ ప్రెసిడెంట్‌గా గవిని శివయ్య, వాద ప్రెసిడెంట్‌గా రావి సుబ్బారాయుడు, వైస్ ప్రెసిడెంట్‌గా కూర్మాల శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మద్దిపాడులో నూతనంగా ఎన్నికైన కమిటీ

# అమరవీరులకు నివాళి

తీర్మానాలను ప్రవేశ పెడుతుతున్న సిపిఎం నాయకుడు ఊసా వెంకటేశ్వర్లు

చైతన్య గీతాలు ఆలపిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

**ప్రజాశక్తి- చీమకుర్తి**

చీమకుర్తిలో నిర్వహిస్తున్న సిపిఎం ప్రకాశం జిల్లా మహాసభల సందర్భంగా సీతారాం ఏచూరి ప్రాంగణంలో తొలుత సిపిఎం జెండాను పార్టీ సీనియర్ నాయకులు జాలా అంజయ్య ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు నాయకులు నివాళులర్పించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి సీనియర్ నాయకులు వై.సిద్ధయ్య పూలమాలలు వేసి.. నివాళు లర్పించారు. బుద్ధదేవ్ బట్టాచార్య చిత్రపటానికి రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పమిడి కోటయ్య చిత్రపటానికి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ, తవనం చెంచయ్య చిత్రపటానికి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు పూల మాలలు వేసి.. నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో

అమర వీరులకు నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ఉమామహేశ్వరరావు, అంద్రా మాల్యాద్రి, జిల్లా నాయకులు ఎస్‌కె.మాబు, జివి.కొండారెడ్డి, ఊసా వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి ఆంజనేయులు, ఎం.రమేష్, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు, పమిడి వెంకటరావు, కాలం సుబ్బారావు, పూసపాటి వెంకటరావు పాల్గొన్నారు. మహాసభ నిర్వహణ ఏర్పాట్లను ఆహ్వాన సంఘం నాయకులు పర్యవేక్షించారు. ఏర్పాట్లను సిపిఎం మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, సిపిఎం మండల కమిటీ సభ్యులు, కెవి.పాలెం, చీమకుర్తి శాఖ నాయకులు పర్యవేక్షించారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనకు మంచి స్పందన వచ్చింది. ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన చైతన్యగీతాలు అందరినీ ఉత్సాహపరిచాయి.

జెండాను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకుడు జాలా అంజయ్య

ప్రజాశక్తి బుక్స్ హౌస్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన

## 'మెడిక్యూర్' ను సందర్శించిన ఎంపీ మాగుంట

**ప్రజాశక్తి-ఒంగోలు**

స్థానిక రామ్ నగర్ నాలుగోలైన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మెడిక్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ హాస్పిటల్‌లో అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుభవం కలిగిన గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె. శ్రీధర్ బాబు. ఎముకల ప్రత్యేక వైద్యులు డాక్టర్ శ్రీనాథ్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. హాస్పిటల్ వైద్యులు మాట్లాడుతూ తమ వైద్యశాలలో పేద, మధ్యతరగతి ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవళి , కె. రంగసాయి, హాస్పిటల్ మేనేజర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాల సందర్శనలో ఎంపీ మాగుంట

## కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజేషన్ చేయాలి

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

పెండింగ్‌లోఉన్న కాంట్రాక్ట్ లెక్చరర్ల సర్వీస్ రెగ్యులరైజేషన్ అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కాంట్రాక్ట్ లెక్చరర్ల యూనియన్ జెఎసి నాయకులు కోరారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో సిఎం చంద్రబాబు నాయుడును కాంట్రాక్ట్ లెక్చరర్ల జెఎసి చైర్మన్ కుమ్మరకుంట సురేశ్, కోచైర్మన్ కల్లూరి శ్రీనివాస్ కలిసి శనివారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాక్ట్ 30/2023 ను అనుసరించి జీవో 114 అమలు నేపథ్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియ కొంతమేరకు పూర్త యిందన్నారు. నిలిచియిన రెగ్యులరైజేషన్ తిరిగి ప్రారంభించి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేసే కాంట్రాక్ట్ లెక్చరర్లను పర్మినెంట్ చేయాలని కోరారు. కొన్ని శాఖల ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు వెలువడి, 2024 ఏప్రిల్ -1 నుంచి వారంతా రెగ్యులర్ ప్రాతిపదికన సేవలం దిస్తున్నారన్నారు. అదే ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులుగా ఉన్న కాంట్రాక్ట్ లెక్చరర్ల సర్వీస్ వివరాలన్నీ 'నిధి పోర్టల్' ద్వారా నిక్షిప్తం చేయబడ్డాయన్నారు. ఆయా శాఖాధిపతుల లాగిన్ల నుంచి ఆర్థిక శాఖకు చేరుకునే దశలో న్యాయ సలహా కోరుతూ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్‌కు దస్త్రం

సిఎంకు వినతి పత్రం అందజేస్తున్న జెఎసి నాయకులు

పంపించిందన్నారు. ఇదే సమయంలో సార్వత్రిక ఎన్నికల కోడ్ తో ఈ ప్రక్రియ స్తంభించిందని సిఎంకు వివరించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి పనిచేసిన 'మే' నెల వేతనం పెండింలో ఉందని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ విషయాన్ని పరిష్కరించాలని కోరారు. స్పందించిన సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ పెండింగ్ అంశాన్ని పరిశీలించి తగు న్యాయం చేస్తానన్నారు. 2024 మే నెల వేతనం సమస్య, 62 ఏళ్లకు సర్వీసు పొడిగింపు సమస్యను పరిష్కరిస్తామని సిఎం హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వర్షాలతో రైతాంగం ఆందోళన

బంగాళాఖాతంలో వరుసగా ఏర్పడుతున్న అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో రైతాంగం ఆందోళనకు గురవుతున్నారు. . ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి రబీలోనూ వర్షాల కారణంగా రైతులు పంటలు నష్టపోతున్నారు. భారీ వర్షాల కారణంగా వరదనీరు వేగంగా బయటకు వెళ్లే డ్రైనేజీ వ్యవస్థ లేదు. దీంతో చేతికి అందివచ్చే సమయంలో వరదల తాకిడికి రైతులు పంటలను నష్టపోతున్నారు. పంటలు నష్టపోతున్న రైతులను ఆర్థికంగా ఆదుకునే ప్రయత్నాలు ప్రభుత్వాలు చేయడం లేదు.

సిపిఎం ప్రకాశం జిల్లా 14వ మహాసభలు చీమకుర్తిలో నిర్వహిస్తున్నారు. ఈ మహాసభల్లో గడచిన కాలంలో జిల్లాలో సిపిఎం నిర్వహించిన ప్రజాఉద్యమాలపై సమీక్ష చేసి భవిష్యత్తులో జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, జిల్లా సమగ్రాభివద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలు, ఉద్యమాలకు రూపకల్పన చేయనున్నారు. జిల్లాలోని నదులు, వాగులు, ఇతర నీటి వనరుల ఆధారంగా ప్రాజెక్టుల నిర్మాణం, చెక్‌డ్యాంల నిర్మాణం జరగాలని, తద్వారా జిల్లా ప్రజల తాగునీటి, సాగునీటి అవసరాల తీరుతాయని సిపిఎం భావిస్తుంది. జిల్లాలో 729 పంచాయతీలు ఉన్నాయి. అందులో 600కు పైగా గ్రామపంచాయతీల్లో రక్షిత మంచినీటి సౌకర్యం లేదు. గనులు, ఆక్వా వనరుల ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, దొనకొండలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలని, వెలిగొండ ప్రాజెక్టును త్వరితంగా పూర్తి చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వ భూములు పెద్ద సంఖ్యలో అన్యాక్రాంతమవుతున్న నేపథ్యంలో వాటిని కాపాడి అర్హులైన పేదలకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వాలు సిద్ధం కావాలని, లేదంటే పేదలకు సమీకరించి భూముల సాధన కోసం పోరాటాలకు ఈ మహాసభల్లో పిలుపునివ్వనున్నారు. ఎన్నికల సమయంలో విద్యుత్ చార్జీలు పెంచబోమంటూ కూటమి నేతలు ప్రజలకు హామీని ఇచ్చారు. సర్దుబాటు పేరుతో విద్యుత్ ఛార్జీల భారాలు ప్రజలపై మోపుతున్నారు. గత ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్లలో చేసిన అక్రమాల వల్ల ప్రస్తుతం సర్దుబాటు ఛార్జీలు వసూలు చేయాల్సి వస్తుం దంటూ కూటమి నేతలు చెబుతున్నారు. ఎన్నికల ముందు గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ విద్యుత్ చార్జీల బాదుడే బాదుడు అంటూ ప్రశ్నించి, మేము అధికారంలోకి వస్తే అదనపు విద్యుత్ భారాలు మోపమంటూ ప్రజలకిచ్చిన హామీలకి భిన్నంగా నేటి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలు మోపడాన్ని సభల్లో ఖండించడంతో పాటు రానున్న కాలంలో పోరాటాలకు పిలుపునివ్వనున్నారు.

గత ప్రభుత్వ హయాంలో 2022-23 సంవత్సరంలో జరిగిన విద్యుత్ కొనుగోలు నష్టాలను సాకుగా చూపి ఆ వ్యయాన్ని వినియోగ దారులపై సర్దుబాటు పేరుతో వేయడాన్ని నిరసిస్తూ సిపియం పోరుబాట పట్టింది. గత ప్రభుత్వం తప్పు చేసింది అని ఎన్నికల్లో చెప్పిన ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు మళ్లీ అదే తప్పు చేస్తున్నారు. ఇప్పటి నుంచి 15 నెలల పాటు ప్రతి నెలా వస్తున్న విద్యుత్తు బిల్లులో సర్దుబాటు చార్జీలు వసూలు చేస్తున్నారు. పెరిగిన ధరలతో నిత్యవసరాలు కొనలేక కుటుంబాన్ని నెట్టుకురాలేక పేద, మధ్యతరగతి కుటుంబాల వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే నేపథ్యంలో అధిక విద్యుత్ బిల్లులను చూసి ప్రజలు గగ్గోలు పెడు తున్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల వడ్డనతో పాటు స్మార్ట్ మీటర్ల బిగించే కార్యక్రమానికి ప్రభుత్వం పూనుకుంది .ప్రజలపై పెనుభారాలు మోపుతున్న ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ సిపియం విద్యుత్ బిల్లుల దహనం కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రజల్లో విద్యుత్ భారాలపై అవగాహన కల్పిస్తుంది.

ప్రకాశం జిల్లా కంభం మండలం రావిపాడు గ్రామానికి చెందిన రాష్ట్రీయ రైఫిల్స్ హవల్దారుగా జమ్మూ కాశ్మీర్ విధులు నిర్వహిస్తున్న వరికుంట్ల వెంకటసుబ్బయ్య అనే జవాన్ సరిహద్దుల్లో కూంబింగ్ చేస్తుండగా మందు పాతర పేలి మతి చెందాడు.

రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారం ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల నిర్వహణకు శ్రీకారం చుట్టింది, బాపట్ల జిల్లా తన్నీరువారిపాలెం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రాష్ట్రప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్‌పిసి. సోడియా పాల్గొన్నారు. తప్పులు తడకలుగా ఉన్న రెవెన్యూ దస్త్రాలను సదస్సుల ద్వారా సరిచేయనున్నారు. గత జూన్ నుంచి ఇప్పటి వరకూ రెవెన్యూ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల అర్జీలు నమోదయ్యాయి. రెవెన్యూ, భూ సమస్యలపై అర్జీలు ఎక్కువగా రావటాన్ని గుర్తించిన ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూములలో లబ్ధిదారులే ఉన్నారా, ఆక్రమణలకు గురైందా అనే విషయాలను గుర్తించనున్నారు. రీ సర్వేలో సమస్యలు వచ్చాయి. నిషేధిత భూముల జాబితాలోనివి, తొలగించిన వివరాలు తారు మారయ్యాయి. అన్ని గ్రామాల్లో త్వరలోనే రీసర్వే పూర్తి చేసి భూములకు సంబంధించిన కొత్త పాస్ పుస్తకాలు అందజేయనున్నారు.

బాపట్ల మున్సిపల్ స్కూల్‌లో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. విద్యారంగంలో తీసుకు రానున్న మార్పులపై విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నేరుగా భేటీ అయ్యారు. పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతిలోనే ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే నని చెప్పారు. విద్యార్థులు చదువుపైనే దష్టి పెట్టి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ అనే మాట వినబడకుండా చేసేందుకు ఈగల్ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు సిఎం చంద్రబాబు వెల్లడించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు,ప్రభుత్వం సమన్వయంతో విద్యా వ్యవస్థలో పెనుమార్పులకు నాంది పలకడం శుభ పరిణామన్నారు. అందరం కలిసి పని చేస్తే అద్భుతమైన లక్ష్యాలను సాధించ వచ్చునని తెలిపారు. ఇకపై ప్రతి ఏడాది డిసెంబర్ 7న ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

**ప్రజాశక్తి - బాపట్ల జిల్లా**